


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక
RNI-APTEL/2023/88162
GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 192 | శనివారం 18- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## 21 ఏళ్లలో 25 సార్లు బదిలీ... ఎవరీ తుకారాం ముండే?




## వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది



**అమ్మఒడి ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ మోసం చేసిందన్న షర్మిల**
**కూటమి ప్రభుత్వం కూడా తల్లులను మోసం చేస్తోందని విమర్శ**
**మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్**

కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం-బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సీఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి



**రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు**
**సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం**
**కూటమి వచ్చాక రుణాల రీ- షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా**
**నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**వివిధ వర్గాలకు రూ.3,216 కోట్లు పంపిణీ చేసిన సీఎం, కేంద్ర మంత్రి**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో

## రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

**నాలుగు జిల్లాల్లో చెదురుమొదురుగా నమోదు**
**పూణే ల్యాబ్ కు జన్యుక్రమ విశ్లేషణ నిమిత్తం 5 నమూనాలు**
**జులై ఒకటి నుంచి దేశవ్యాప్తంగా339 కోవిడ్ కేసుల నమోదు**

రాష్ట్రంలో కొవిడ్ కేసులు చెదురుమొదురుగా బయటపడ్డాయి జూన్ 26 నుంచి జులై 16 వరకు మొత్తం 12 మంది కోవిడ్ వైరస్ బారిన పడ్డారు. వీరిలో నలుగురు మృతి చెందారు. వీరికి అంతకుముందే తీవ్రమైన బీపీ, షుగర్, కిడ్నీ, ఇతర తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

**హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం**
**తొలి రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన మోడీ**
**అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ**

భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా



## మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

**విలీనం దిశగా ఎన్సీపీ వర్గాల చర్చలు**
**మరింత బలహీనంగా ఉద్ధవ్ శివసేన**

మహారాష్ట్ర రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. అధికార ఎన్‌డిఎ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకుంటోంది. అలాగే ఎన్సీపిని బలోపేతం చేసి అంటే రెండు వర్గాలను కలిపి దగ్గరకు తీసుకోవాలని చూస్తోంది. శరద్ పవార్ కూతురు సుప్రియా సులఅఏకు మంత్రి పదవిఒ కట్టబెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఇకపోతే ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఇప్పటికే బలహీన పడింది. ఇదంతా ఒక ఎత్తయితే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్‌పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన రఘురామ



**భుజం సర్జరీ తర్వాత ముంబైలో కోలుకుంటున్న పవన్ కల్యాణ్**
**పవన్‌ను పరామర్శించిన రఘురామ, బాలినేని, జనసేన నేతలు**
**నాలుగు నెలల్లో పవన్ పూర్తిగా కోలుకుంటారని వైద్యుల వెల్లడి**
**రెండు నెలల తర్వాత ఎడమ భుజానికి మరో శస్త్రచికిత్స**

# హైదరాబాద్‌ను చూసిన ప్రతిసారి అసూయ కలుగుతుంది...

**మంగళగిరిలో రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ ప్రసంగం**
**91 వేల మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని భావోద్వేగ ప్రసంగం**
**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ**
**అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తామని, పెట్టుబడులు ఆకర్షిస్తామని హామీ**



"హైదరాబాద్‌ను చూసిన ప్రతిసారీ నాకు అసూయ కలుగుతుంది. అక్కడి విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు, ఐటీ టవర్లు చూసినప్పుడు కలిగే ఆ అసూయే.. నాలో కసిని పెంచింది. ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దగలమన్న నమ్మకాన్ని

# ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

**కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ**
**రొయ్యల మేత ధరలు తగ్గించి, ఆక్వా రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి**
**పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కేంద్రం దృష్టికి**
**రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు సహకారంపై చర్చ**
**రిలయన్స్ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు ప్రతిపాదన**

ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలు, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన వినతులు సమర్పించారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించాలని, రాయలసీమ సమగ్రాభివృద్ధికి



## జగన్ పాలనలో అదే పట్టిసీమ దిక్కయింది: దేవినేని ఉమా



**పట్టిసీమను జగన్ వట్టిసీమ అన్నారన్న దేవినేని ఉమా**
**జగన్ అధికారంలోకి వచ్చాక అదే పట్టిసీమ ద్వారా నీరు ఇవ్వాల్సి వచ్చిందని ఎద్దేవా**
**పులివెందులకు కూడా చంద్రబాబు నీరు ఇచ్చారని వ్యాఖ్య**

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ-షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం." అని సీఎం వివరించారు.

"మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం." అని ముఖ్యమంత్రి అన్నారు దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (ఆఅఅః) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది. జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.మీ. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దేశంలో ప్రారంభం అయిన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్-సోనిపత్ సెక్షన్‌లో నడుస్తుంది. 89 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 2600 మంది ప్రయాణించొచ్చు. త్వరలోనే కల్కా-శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగా కరెంట్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో 'ప్రొటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్' అనే చిన్నపాటి పవర్‌ప్లాంట్ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ఆరంభ దశలోనే ఉన్నాయి. తొలిసారిగా జర్మనీ దీన్ని ప్రవేశపెట్టింది. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా నడపడమో లేక పరిమితంగా వినియోగంలోకి తీసుకురావడమో చేస్తున్నాయి. 1,200 కిలోవాట్ల సామర్థ్యం ఉండే ఫ్యూయెల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది. ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహనచర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. లోకో పైలట్ ఎదుట ఉండే ఒక స్క్రీన్.. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

# హైదరాబాద్‌ను చూసిన ప్రతిసారి అసూయ కలుగుతుంది...

ఇచ్చింది" అని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శక్తిమంతమైన ప్రసంగం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించిన ఆధునిక హంగులతో కూడిన మంగళగిరి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ సభలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగంలో అభివృద్ధి, రాజకీయాలు, వ్యక్తిగత ప్రస్థానాన్ని కలగలిపి, ప్రజల్లో నూతనోత్సాహం నింపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని లోకేశ్ కొనియాడారు. "ఒకప్పుడు రైళ్లు సమయానికి వచ్చేవి కావు, బోగీలు శుభ్రంగా ఉండేవి కావు. కానీ నేడు వందే భారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ భద్రతా టెక్నాలజీ, 100 శాతం విద్యుదీకరణతో రైల్వే రంగం స్వరూపమే మారిపోయింది. దేశాభివృద్ధికి రైల్వేలే కీలకమని ప్రధాని మోదీ బలంగా విశ్వసిస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలో మరిన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సభాముఖంగా కోరారు. అమరావతి అభివృద్ధిపై లోకేశ్ తన దార్శనికతను స్పష్టం చేశారు. "రాజధాని అమరావతికి రోడ్డు, రైలు, వాయు మార్గాల అనుసంధానం అత్యంత కీలకం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ మూడింటినీ అనుసంధానిస్తూ ఒక ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నారు. 2019-24 మధ్య ఆగిపోయిన అమరావతి పనులను ఇప్పుడు చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు పరుగులు పెట్టిస్తున్నారు.

అమరావతిని ఒక గ్లోబల్ సిటీగా మార్చడమే మా అందరి లక్ష్యం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ఉన్న 'డబుల్ ఇంజన్ సర్కార్'తోనే ఇది సాధ్యమని ఆయన అన్నారు. దశాబ్దాల కల అయిన విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ప్రధాని మోదీ ఆచరణలోకి తెచ్చారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా మంగళగిరితో తనకున్న అనుబం ధాన్ని, రాజకీయ ప్రయాణాన్ని లోకేశ్ భావోద్వేగంగా పంచు కున్నారు. "2019లో 5,300 ఓట్లతో ఓడిపోయినప్పుడు కుంగిపోలేదు. ఐదేళ్లు మీ మధ్యనే ఉన్నా, చెమటోడ్చి కష్టపడ్డా, మీ మనసు గెలుచుకున్నా. నేను ఏ మెజారిటీతో అయితే ఓడిపోయానో, దాని పక్కన ఒక సున్నా పెట్టి గెలిపించాలని కోరాను. మీరు నా మాట నిలబెట్టారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే టాప్-3 మెజారిటీతో, 91 వేల ఓట్ల ఆధిక్యంతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. ఈ గెలుపు నాకు కొండంత బలాన్నిచ్చింది, నాపై బాధ్యతను పెంచింది" అని అన్నారు. ఈ మెజారిటీని చూపించే కేంద్ర, రాష్ట్ర మంత్రులపై ఒత్తిడి తెచ్చి నియోజకవర్గానికి పనులు చేయిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి పనిచేస్తే ఒక ప్రాంతం ఎంత అద్భుతంగా అభివృద్ధి చెందుతుందో చెప్పడానికి మంగళగిరి ఒక ఉదాహరణ అని లోకేశ్ అన్నారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి పనిచేస్తూ లక్ష్మీ నరసింహ స్వామి గుడి అభివృద్ధికి,

భూగర్భ డ్రైనేజీ వంటి పనులకు కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకె ళుతున్నామని తెలిపారు. రాయల్ ఎన్‌ఫీల్డ్, గూగుల్, అదానీ అంకా వంటి పెద్ద కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, రాబోయే మూడేళ్లలో యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రా లకు వెళ్లాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తనను గెలిపించిన ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

ఉద్దేశించిన హార్టికల్చర్ హబ్‌కు సహకరించాలని సీఎం కోరారు. ఆక్వా రంగంపై తక్షణమే దృష్టి సారించాలి ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, తక్షణం కేంద్రం విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం 20 శాతానికి పైగా పెరిగిందని వివరించారు. ఫిష్ మీల్ టన్ను రూ.1.55 లక్షల నుంచి రూ.2.40 లక్షలకు, చేప నూనె టన్ను రూ.2.80 లక్షల నుంచి రూ.4.40 లక్షలకు పెరిగిందని గణాంకాలతో సహా వివరించారు. ఈ భారం టన్నుకు రూ.25 వేల వరకు పెరిగిందన్నారు. అదే సమయంలో, భారత్ నుంచి ఎగుమతి అయ్యే రొయ్యలపై అమెరికా 5.77 శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ విధించిందని, యాంటీ డంపింగ్ డ్యూటీ వేసే ఆలోచనలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రొయ్యల ఎగుమతుల్లో 80 శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయని, ఈ సుంకాల వల్ల రాష్ట్రంలోని 30 లక్షల మంది జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాతో సంప్రదింపులు జరపాలని, రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో 'ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ' ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పొగాకు రైతులను ఆదుకోవాలి** జీఎస్టీలో పొగాకు ఉత్పత్తులను అత్యధిక పన్ను శ్లాబులో చేర్చడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీని కారణంగా తయారీదారులు కొనుగోళ్లు తగ్గించడంతో వేలం ప్రక్రియ నెమ్మదించిందన్నారు. ఈ ఏడాది 230 మిలియన్ కేజీల ఉత్పత్తికి గాను కేవలం 34 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు చేశారని, ఇది రైతులు, కార్మికులు, రవాణా రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు.

**రాయలసీమ సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళిక**రాయలసీమను దేశంలోనే అగ్రగామి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన 'రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్'కు పూర్తి సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. ఈ ప్రణాళిక ద్వారా రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో ఏటా రూ.81 వేల కోట్ల స్థూల విలువ జోడింపు (+వూ), 19.7 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చని వివరించారు. ఆగస్టు 6-7 తేదీల్లో ఈ ప్రాజెక్టు పనుల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని నిర్మలా సీతారామన్‌ను ఆహ్వానించారు.వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలకు 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఈ హార్టికల్చర్ హబ్ ప్రణాళికలో భాగంగా, రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (xూూ) ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. వ్యవసాయంలో ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, వాతావరణ సుస్థిరత వంటి అంశాలపై పరిశోధనలు ప్రోత్సహించేలా ఇది గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పనిచేస్తుందన్నారు.

# వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది

గత వైసీపీ మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్ ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. తల్లికి వందనంపై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పథకం కింద ఒక్కబిడ్డకే ఇచ్చి తల్లులను మోసం చేశారని... ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గం అనుసరిస్తోందని షర్మిల ఆరోపించారు. తల్లికి వందనం పథకం కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన హామీగా మిగిలిపోయిందని విమర్శించారు.

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

పాండియన్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది తొలి కొవిడ్ కేసు జూన్ 26న కడప జిల్లాలో నమోదైంది. జులై 1 నుంచి 16 వరకు మరో 11 కేసులు బయటపడ్డాయి. వీరిలో ఇద్దరు కొవిడ్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా మెలిగినవారుగా గుర్తించారు. మొత్తం కేసుల్లో కడప జిల్లాలో అత్యధికంగా ఎనిమిది నమోదయ్యాయి. గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున వెలుగుచూశాయి. ఇవన్నీ వేర్వేరు మండలాలు, ప్రాంతాల్లో నమోదైనవేనని.. ఒకేచోట కేసులు గుంపుగా బయటపడలేదని వీర పాండియన్ తెలిపారు జూన్ 26 నుంచి జులై 15 వరకు రాష్ట్రంలో 67 మందికి కొవిడ్ పరీక్షలు నిర్వహించగా 11 మందికి పాజిటివ్‌గా తేలింది. కాకినాడ జిల్లాకు చెందిన మరోకరికి తమిళనాడులోని వేలూరు సీఎంసీలో నిర్వహించిన పరీక్షలో వైరస్ నిర్ధారణైంది.కొవిడ్ పాజిటివ్‌గా తేలినవారిలో కడప జిల్లాకు చెందిన ముగ్గురు, కాకినాడ జిల్లాకు చెందిన ఒకరు మృతి చెందారు. వీరందరికీ ముందునుంచే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది. వైరస్ జన్యు స్వరూపాన్ని గుర్తించేందుకు ఐదు నమూనాలను జులై 9న పుణెలోని జాతీయ వైరాలజీ సంస్థకు జన్యుక్రమ విశ్లేషణ కోసం పంపించారు. ప్రస్తుతం ముగ్గురు స్వీయ గృహ నిర్బంధంలో ఉన్నారు. ఇద్దరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో ముగ్గురు కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందు జాగ్రత్తలు పాటించాలని, వైద్యులు, ఆసుపత్రులు సిబ్బందిని అప్రమత్తం చేశామని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్ తెలిపారు కడప ,8గుంటూరు ,2విశాఖపట్నం ,1కాకినాడ , 1మొత్తం కేసులు: 12మరణాలు: 4స్వీయ గృహ నిర్బంధం: 3ఆసుపత్రుల్లో చికిత్స: 2కోలుకున్నవారు: 3 అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కేసులు నమోదు దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి ఇప్పటివరకు 339 కోవిడ్ కేసులు రికార్డ్ అయ్యాయి. కేరళ రాష్ట్రంలో 115, కర్ణాటక రాష్ట్రంలో 64, మహారాష్ట్ర లో 43, తమిళనాడులో 39, అండమాన్ లో 18, ఢిల్లీలో 18, రాజస్థాన్లో 12, ఇతర రాష్ట్రాల్లో మరికొన్ని కేసులు నమోదు అయ్యాయి.

# మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి. ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రఫుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమూ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేమీ లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తిప్పుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన రఘురామ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భుజానికి శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం పలువురు పార్టీ నేతలు, ప్రముఖులు ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ విప్ బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, అరవ శ్రీధర్ సహా పలువురు సినీ నిర్మాతలు, న్యాయవాదులు ఉన్నారు. ఆయన వేగంగా కోలుకుంటుండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.పవన్ కల్యాణ్ కుడి భుజానికి తీవ్ర గాయం కావడంతో జూలై 11న ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దిన్షా పర్దీవాలా నేతృత్వంలో సుమారు మూడున్నర గంటల పాటు 'ఆర్థ్రోస్కోపిక్ రిపేర్ సర్జరీ' విజయవంతంగా పూర్తయింది. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని జనసేన పార్టీ వర్గాలు వెల్లడించాయి. పవన్ కల్యాణ్ సంపూర్ణంగా కోలుకుని, భుజం పనితీరు సాధారణ స్థితికి రావడానికి సుమారు నాలుగు నెలల సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం తీసుకుంటున్న విశ్రాంతి, నొప్పి తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, మరో రెండు నెలల తర్వాత ఆయన ఎడమ భుజానికి కూడా శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. 2016 నుంచి బాధిస్తున్న పాత గాయం, సినిమా షూటింగులు మరియు రాజకీయ ప్రచారాల కారణంగా మరింత తీవ్రం కావడంతో వైద్యులు శస్త్రచికిత్సను అనివార్యమని సూచించారు.

# జగన్ పాలనలో అదే పట్టిసీమ దిక్కయింది: దేవినేని ఉమా

గంగా-కావేరి నదుల అనుసంధానంపై డాక్టర్ కేఎల్ రావు కలగన్నారని... ఆ స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు గోదావరి-కృష్ణ నదుల అనుసంధానాన్ని పట్టిసీమ ద్వారా సాకారం చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమా వెల్లడించారు. గతంలో జగన్ పట్టిసీమను 'వట్టిసీమ' అని విమర్శించారని... ఆయన పాలనలో అదే పట్టిసీమ ద్వారా నీటిని ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యంగ్యంగా అన్నారు. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అని చెప్పారు. పట్టిసీమ, అమరావతి నిర్మాణాల్లో జగన్ అడ్డంకులు సృష్టించి రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు అకుంఠిత దీక్షతో మార్చి 2025లో పట్టిసీమ పనులు ప్రారంభించి, సెప్టెంబర్‌లోనే తొలి విడతగా కొంత నీటిని డెల్టాకు నీరందించారని తెలిపారు. పులివెందులకు కూడా చంద్రబాబు నీరు ఇచ్చారని అన్నారు.

# ఓల్డ్ రిమ్స్ లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

**ప్రభుత్వ స్థలంలో ప్రవేట్ భవనమా.**

**బీసీ భవన్ ప్రభుత్వ భవనమా లేక ప్రవేట్ భవనమా.**

**నందిని ప్రతినిధి, జులై 17, కడప జిల్లా.** జిల్లా యంత్రాంగం విచారణ జరపాలి. ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యశీ. ఓబులేసు యాదవ్.. ఓల్డ్ రిమ్స్ లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ప్రవేట్ భవనం నిర్మాణం చేపట్టి అక్కడ ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యశీ. ఓబులే సు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో బీసీ భవన్ పక్కన ఉన్న భవనం కొంతమంది ప్రవేటు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా ప్రైవేట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు ఒకతను ఊసరవెల్లి రాజకీయాలు చేస్తూ ఏ పార్టీ అధికారులు ఉంటే ఆ ప్రభుత్వానికి తట్టుగా వారి ఇష్టం రాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వ స్థలానికి కాపాడాలని, ఆక్రమణదారులపై తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా అనేక ప్రభుత్వ స్థలాలను కబ్జాకు ఆ వ్యక్తి నేతృత్వంలో పనిచేస్తున్నారని కడపలో వినికిడి వినిపిస్తుందన్నారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సహకారంతో మరో పార్లమెంట్ సభ్యులు కేంద్ర నిధులు కేటాయించి బిసి భవన్ పనులు ఆర్ అండ్ బి వారు పూర్తిచేసి 20 24 డిసెంబర్లో ఓల్డ్ రింగ్స్ లో బీసీ భవన్ ప్రారంభిస్తే నేటికీ కూడా చట్టబద్ధమైన నీవు నియమ నిబంధనలను పాటించకుండా ఇస్తాంసారంగా ఆ వ్యక్తి ఏమి చెబితే అదే వేద వాగ్దా నడుస్తుందని తెలిపారు.



గత మూడు సంవత్సరముల నుండి బీసీ భవన్లో ఎన్ని సమావేశాలు జరిగాయి ఎంత డబ్బులు వసూలు చేశారో ఆ డబ్బులు ఎవరి అకౌంట్ లో పడుతున్నాయి రసీదులో ఇస్తున్నారా అన్నది కూడా జిల్లా అధికారుల కు అంతు చిక్కని పరిస్థితి వాస్తవానికి గతంలో ఇదే బీసీ భవనం ను ఓ జిల్లా అధికారి తన సొంత ఇంటి లాగా మార్చుకుని నాయకుడిగా చెప్పుకునే వ్యక్తితోని అన్ని కార్యకలాపాలకు అడ్డగా మార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కన ఉన్న ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న భవనంపై పూర్తి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఆ ప్రైవేట్ వ్యక్తి చేసిన అక్రమాలు దౌర్జన్యాలు అన్యాయాలపై త్వరలో జిల్లా అధికారులకు ఆధారాలతో కలిసి కంప్లైంట్ చేస్తామని తెలిపారు. స్థానిక డిఆర్ఓ కార్యాలయం డిఆర్ఓ మల్లికార్జునదుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐపి పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున, బిసి యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రగిరి లంబోదర, జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల మధుసూదన ఆచారి, జె సి ఐ పి నగర కార్యదర్శి మల్లేష్, బహుజన సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షు లు ఇ. బాల వీరప్ప, జిల్లా దళిత అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు శంకర్, హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గున్న జయరామ్, ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రెడ్డి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, బాల సుందరం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన కమలాపురం ఆరోగ్యవంతమైన కమలాపురం.



**నందిని ప్రతినిధి, జులై 17, వైఎస్ఆర్ కడప జిల్లా** కమలాపురం నగర పంచాయతీలోని డబ్బింగ్ యార్డుని పరిశీలించేందుకు కమలాపురం టిడిపి పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ ఘన స్వాగతం పలికిన కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి. కమలాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ



**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం కీర్తిశేషులు ముక్కమళ్ళ గొల్ల లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా కుమారుడు ముక్కమళ్ళ మహేష్ బాబు, భార్య లక్ష్మి కుమారి,ముక్కమళ్ళ గొల్ల శేఖర్ బాబు భార్య విజయ లక్ష్మి మనవడు జితేంద్ర యాదవ్ భార్య జ్యోతి , మనవడు జగదీష్ యాదవ్ , మనవరాళు శ్రీవిద్య , హారిక భర్త రిషిక్ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దళిత వాడలోని సమస్యలపై ఆధ్యాయనం చేసిన రైతు బృందం.



**బేతంచెర్ల జులై 17( నంది పత్రిక ).** సామాజిక శంఖా రావం కార్యక్రమం లో భాగంగా,గురువారం బేతంచెర్ల మండలం లోని కొమ్మూరు కొట్టాల గ్రామ దళిత వాడలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, బేతంచెర్ల దుర్గా పేట రైతు నాయకుడు జొళ్ళు మద్దయ్య,కొమ్మూరు కొట్టాల గ్రామ దళిత నాయకుడు సప్పోగుల రామాంజనేయులుతో కలిసి గ్రామంలోని దళిత పేటలో పర్యటించారు.కుల వివక్షత లేని సమాజం రావాలని,కర పత్రాలు పంపిణీ చేసి, దళితులతో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, మత, ప్రాంత సమస్యలతో పాటు, దళిత వాడలలో మౌలిక సమస్యలు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధిపై,దళితులకు, ఏ విధంగా అందు తున్నాయో, గ్రామ దళిత వాడలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్.పుల్లయ్య కె.నాగరాజు,నారాయణ,మసి పోగుల నాగన్న,వెంకటేశ్వర్లు,ఆవుల నాగరాజు,గోపాల్,మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీమాతో కుటుంబాలకు ఆర్థిక భద్రత :

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**ప్రతి ఉద్యోగి కుటుంబానికి బీమా పథకాలపై అవగాహన ఉండాలి**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** బీమా పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కలుగుతుందని, ప్రతి ఉద్యోగి అందుబాటులో ఉన్న బీమా, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. నగరపాలక సంస్థలో రెగ్యులర్ ఉద్యోగి (పిహెచ్ వర్కర్) గా పనిచేస్తూ ఇటీవల మరణించిన బైరపోగు దేవరాజు ఎస్‌బీఐ శాలరీ ఖాతాకు అనుబంధంగా ఉన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.10 లక్షల బీమా చెక్కును శుక్రవారం కమిషనర్ మృతుడి కుమారుడికి అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బీమా పథకాలు ఉద్యోగుల కుటుంబాలకు క్లిష్ట సమయంలో ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తనకు లభించే బీమా, సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకొని వాటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.కర్నూలు నగరపాలక సంస్థలో రెగ్యులర్ ఉద్యోగి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి, సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల బీమా ప్రయోజనం అందించే ఎస్‌బీఐ బీమా పథకాలు అమలులో ఉండటం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఎస్‌బీఐ బ్యాంకు రీజినల్ మేనేజర్ సురేష్ బాబు, రీజినల్ కార్యాలయ సిబ్బంది గుప్తా, పుల్లమ్మ, కేఎంసీ బ్రాంచ్ మేనేజర్ సూర్య, ఉద్యోగుల సంఘ నాయకులు జియా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక చరిత్రల అన్వేషణలో ఎమ్మార్వో క్రాంతికుమార్

**చరిత్ర పరిరక్షణకు చేస్తున్న కృషిని కొనియాడిన జిల్లా రచయితల సంఘం.. ఘనంగా సన్మానం**



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** ఖాజీపేట: స్థానిక చరిత్రల పరిరక్షణ, పరిశోధన పట్ల ఆసక్తి కనబరుస్తున్న ఖాజీపేట మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) ఎం. క్రాంతికుమార్‌ను వైఎస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఘనంగా సన్మానించింది. గ్రామాల చరిత్రను సేకరించి భావితరాలకు అందించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో విధులు నిర్వహించిన సమయంలో అక్కడి స్థానిక చరిత్రలను పరిశోధించి గ్రంథరూపంలో తీసుకొచ్చిన క్రాంతికుమార్, ప్రస్తుతం ఖాజీపేట మండలంలోనూ ఖాజీపేట, పత్తూరు, తుడుమలదిన్నె తదితర గ్రామాల చరిత్రను అధ్యయనం చేస్తుండటం సంతోషకరమన్నారు. ఇటువంటి అధికారులు స్థానిక చరిత్ర పరిరక్షణకు ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. రచయితల సంఘం సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా క్రాంతికుమార్ రచించిన "ఆంధ్రుల చరిత్ర సంస్కృతి" గ్రంథం ఎంతో ప్రయోజనకరంగా ఉందని కొనియాడారు. సన్మానానికి స్పందించిన ఎమ్మార్వో క్రాంతికుమార్ మాట్లాడుతూ, ఖాజీపేట ప్రాంతంలో విధులు నిర్వహించే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఉత్తర హరివంశం రచయిత నాచన సోమనాథుడు తుడుమలదిన్నెకు చెందినవారని, కవి చౌడప్ప ఈ ప్రాంతంతో అనుబంధం కలిగి ఉండటం ఈ ప్రాంత చారిత్రక విశిష్టతకు నిదర్శనమని అన్నారు. ఈ ప్రాంతంలోని స్థానిక చరిత్రలను మరింత లోతుగా అధ్యయనం చేసి వెలుగులోకి తీసుకురావడానికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వెన్నపూస చెన్నారెడ్డి, మూల ఈశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చిన్న అయ్యవారురెడ్డి, గణేష్‌రెడ్డి, సానేపల్లె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి భంగం కలగకుండా వ్యాపారాలు నిర్వహించేలా చూడాలి



**మటన్, చేపల మార్కెట్ మార్పునకు ఏకగ్రీవ నిర్ణయం**

**జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో చీఫ్, జూలై 17: నంది పత్రిక** ప్రజారోగ్యానికి భంగం కలగించే వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న మటన్, చేపల మార్కెట్లను మరొక చోట మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం మినీ మీటింగ్ హాల్ నందు నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డిప్యూటీ కమిషనర్ ఎన్. అమరయ్య, అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమారి, హెల్త్ ఆఫీసర్ డా. యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, జిల్లా ఫుడ్ కంట్రోలర్ వేంకటేశ్వర రావు, ఏసీపీ పార్వతి ప్రియ, ఫిషరీస్ అధికారులు, తిరుపతి అర్బన్, రూరల్ తహశీల్దార్లు, తుడా విభాగాధిపతులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని లీలా మహల్ వద్ద నగర నడిబొడ్డులో వున్న చేపల మార్కెట్ వలన ట్రాఫిక్ కు, చుట్టుపక్కల నివాస ప్రాంతాల వారికి ఇబ్బందికారంగా ఉందని ప్రజల నుండి ఎక్కువగా పిర్యాధులు వస్తున్నాయని తెలిపారు. అలాగే పెద్దపీర్ల చావిడిలోని మటన్ మార్కెట్ నిర్వహణ వలన పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలకు అనేకరకాల వ్యాధులు, దుర్వాసన, న్యూసెన్స్ కలుగుతున్నదని, ఆంత్రాక్స్ వంటి వ్యాధులు రావడానికి ఆస్కారమున్నదని పిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. కావున ప్రజలకు, వారి ఆరోగ్యానికి ఇబ్బందికరంగా ఉన్న మటన్ మార్కెట్ ను పెద్దపీర్ల చావిడి నుండి వైకుంఠపురం రోడ్డు పార్క్ వద్ద వున్న నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లోనికి, లీలమహల్ వద్ద వున్న చేపల మార్కెట్ ను ఎం ఆర్ పల్లె, న్యూ బాలాజీ కాలనీ లోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోనికి వెంటనే మార్చవలసినదిగా నిర్ణయించారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు వెంటనే చేయవలసినదిగా సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే భక్తులకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉండడంతో జూపార్క్ రోడ్డులో తొలగించిన వీధి వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలిపిరి వద్ద జూపార్కు రోడ్డులో తొలగించబడిన షాపులను ఇస్కాన్ రోడ్డు నుండి చెన్నారెడ్డీ కాలనీలోకి వెళ్లే అభయ చరణారవింద భక్తి వేదాంత స్వామి ప్రభుపదుల మార్గం రోడ్డులోను, చింతలచేను వద్దగల కులశేఖర్ ఆల్వార్ వంద అడుగుల రోడ్డులలో వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత వ్యాపారస్తులు ప్రజారోగ్యానికి భంగం కలుగకుండా తీసుకున్న చర్యలకు సహకరించి, వారి



వ్యాపారాలు అధికారులు సూచించిన ప్రదేశాలలో పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని వ్యాపారస్థులకు తెలిపారు.



# అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా ముందంజలో ఉంది..!








## "దిశా" సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో కలిసి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

### అభివృద్ధి ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి :ఎంపీ అవినాష్ రెడ్డి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 17 నంది పత్రిక** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ చేరేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా పనిచేస్తూ ముందంజలో ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "దిశా" (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డితో పాటు హాజరైన జెడ్పి చైర్మన్ ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని వివరించగా, సభ్యులు లేవనెత్తిన అంశాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శాఖల తరపున వివరణలు అందించారు. ముందుగా సమీక్షలో జిల్లాలో అమలవుతున్న పథకాల పురోగతిని జిల్లా కలెక్టర్ వివరించగా.... జిల్లా అభివృద్ధికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయం, ఉపాధి, గృహనిర్మాణం, ఆరోగ్యం, జాతీయ రహదారులు, గనులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తదితర శాఖల పనితీరుపై కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

**అభివృద్ధి ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి : ఎంపీ అవినాష్ రెడ్డి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు సమర్థవంతంగా చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై జిల్లా కలెక్టర్ శాఖల వారీగా వివరణలు అందించగా, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన, ప్రధానమంత్రి పంటల బీమా పథకం, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ, పట్టణ), జాతీయ ఆరోగ్య మిషన్, క్షయ నిర్మూలన కార్యక్రమం, జాతీయ రహదారుల నిర్మాణం, గనుల అభివృద్ధి, ఉపాధి కల్పన, చేనేత రంగం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు ప్రధానంగా చర్చించారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందుతున్న పంటల బీమా పరిహారం, పీఎం కిసాన్ నిధుల పంపిణీ, నేల ఆరోగ్య కార్డుల జారీ, వ్యవసాయ యాంత్రీకరణ, నీటి వినియోగ సామర్థ్య పెంపు వంటి అంశాలపై ఎంపీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఉపాధి హామీ పనులు, చెరువుల అభివృద్ధి, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గృహ నిర్మాణ పథకాలలో పెండింగ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ, భూసేకరణ, పరిహారం చెల్లింపులు, నిర్మాణ పనుల్లో ఉన్న అడ్డంకులను తొలగించి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎంపీ సూచించారు. ఆరోగ్య శాఖలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రసూతి సేవలు, క్షయ నిర్మూలన, ఆయుష్మాన్ భారత్, వైద్య సేవల పురోగతిపై కూడా సమీక్షించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు శాఖల వారీగా సమగ్ర వివరణ ఇచ్చి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పన, పల్లెపండుగ2.0 పనులు, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు, వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. మంజూరైన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి పంటల బీమా పథకం, పీఎం కిసాన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, నేల ఆరోగ్య కార్డులు, వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మ సేద్య పథకాల అమలును కలెక్టర్ వివరించారు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు . ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని, పెండింగ్ చెల్లింపులు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.జాతీయ ఆరోగ్య మిషన్, జనని సురక్షా యోజన, క్షయ నిర్మూలన కార్యక్రమం, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల అమలుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణాలు, భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర మౌలిక వసతుల పనుల్లో ఎదురవుతున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 202526 సీజన్‌కు సంబంధించి రైతులకు అందాల్సిన పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్స్) పరిహారం ఇంకా పెండింగ్‌లో ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సభాముఖంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న బీమా పరిహారాన్ని అర్హులైన రైతులకు వీలైనంత త్వరగా విడుదల చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా బీమా పరిహారం జాప్యం కాకుండా అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. అలాగే.. పీఎం కిసాన్ పథకం సంబంధించి ప్రతీ ఏడాది అప్డేట్ కావడం లేదని తెలిపారు. బి.మఠం మండలంలోని నాలుగు గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో ఎరువుల సరఫరా జరగలేదని ఆ విషయమై సుజిల్లా యంత్రాంగం దృష్టిసారించాలని ఎంపిపి వీరనారాయణ కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. ఇప్పటికే సంబంధిత రైతు సేవ కేంద్రాలకు స్టాక్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతన యాప్ ద్వారా రైతులకు వారి విస్తీర్ణం మేరకు యూరియా ఎరువుల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఏదైనా అధికారుల నుండి నిర్లక్ష్యం జరిగిందని తేలితే ఖచ్చితంగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో హౌసింగ్ పథకం కింద గతంలో మంజూరైన నివాస గృహాల్లో ఇప్పటికీ అనేక నిర్మాణాలు పూర్తి కాలేదని పలువురు ఎంపీపీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాల కొరత కారణంగా గృహ నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వాటిని సత్వరమే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు, పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించామని, సమస్యలను పరిష్కరించి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. బద్వేల్ నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని (పీహెచ్‌సీ) వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా కోరారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది కొరత ఉన్నందున ఖాళీలను భర్తీ చేసి వైద్య సేవల పనితీరును మెరుగుపర్చేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాజంపేట ఎమ్మెల్యే ఆర్కేపాటి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు తగిన సంఖ్యలో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో నిరంతరాయంగా వైద్య సేవలు అందేలా అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.బద్వేల్ నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని (పీహెచ్‌సీ/సీహెచ్‌సీ) వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా కోరారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది కొరత ఉన్నందున ఖాళీలను భర్తీ చేసి వైద్య సేవల పనితీరును మెరుగుపర్చేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రాజంపేట ఎమ్మెల్యే ఆర్కేపాటి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు తగిన సంఖ్యలో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో నిరంతరాయంగా వైద్య సేవలు అందేలా అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వేముల మండలం వెల్పుల వద్ద.. జాతీయ గ్రీన్ హైవే ప్రాజెక్టు కోసం చేపట్టాల్సిన సుమారు 80 ఎకరాల భూసేకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే అవినాష్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. భూసేకరణ ప్రక్రియ ఆలస్యం కావడంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని మైనింగ్ శాఖ పరిధిలో ఖనిజ సంపదను పారదర్శకంగా, క్రమబద్ధంగా వినియోగించడంతో పాటు ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే.. అక్రమ మైనింగ్, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు మైనింగ్ శాఖ మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఖనిజ వనరుల పరిరక్షణతో పాటు నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, సీపీవో హజరతయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ తప్పనిసరి**

**'వన్ మంత్‌ఫోర్ విజిట్'లో వెలుగోడులో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక**

**వెలుగోడు అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రల పంపిణీ**





**వెలుగోడు/నంద్యాల బ్యూరో, జూలై 17(నంది పత్రిక):–** ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని సానుకూల దృక్పథంతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. 'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించదగినవైతే, మరికొన్ని చట్టపరమైన లేదా ఆర్థికపరమైన అంశాలతో ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్జీదారులతో స్వయంగా మాట్లాడిన అనంతరమే నివేదికలు సమర్పించాలని సూచించారు. కేవలం పైపైన పరిశీలించి సమస్య పరిష్కారమైందని నమోదు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి ప్రధానంగా భూ సమస్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణం, నిలిచిపోయిన భవనాల పనులు పూర్తి చేయడం, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం వంటి అభివృద్ధి పనులకు సంబంధించిన అర్జీలు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెలుగోడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలోని రెండు మండలాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన మండలాల్లో కూడా వచ్చే వారం నుంచి ప్రతి శుక్రవారం ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వెలుగోడు మండల పరిధిలోని 20 అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం తయారు చేయడానికి అవసరమైన ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలు (యుటెన్సిల్స్)ను జిల్లా కలెక్టర్, శ్రీశైలం ఎమ్మెల్యే సంయుక్తంగా పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పోషకాహారాన్ని పరిశుభ్రంగా, సురక్షితంగా తయారు చేసేలా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) వెలుగోడు మండలం, అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన చింతకుంట రాముడు తనకు గతంలో ప్రభుత్వం నుండి 0.50 సెంట్ల వ్యవసాయ భూమి మంజూరు చేశారని, చుట్టుపక్కల ఉన్న భూములు ఆక్రమణకు గురవుతున్న సందర్భంగా రీసర్వే చేసి తన భూమిని తనకు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) వెలుగోడు మండలానికి చెందిన సయ్యద్ ఖలీల్ కు బోయరేవుల గ్రామంలో సర్వే నెం.265ఎలో 4.94 సెంట్ల భూమి చుక్కల భూమిగా నమోదు అయ్యిందని, సదరు భూమిని చుక్కల భూమి జాబితా నుండి తొలగించగలరని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందజేశారు.

3) వెలుగోడు మండలానికి చెందిన వాడం శివకృష్ణ తనకు ఎలాంటి సొంత ఇల్లు లేదని, ఇంటి స్థలం మంజూరు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, వెలుగోడు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




# దోమ కాటు ఆరోగ్యానికి చేటు.

## మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బ రాజు.




**బేతంచెర్ల జూలై 17 ( నందిపత్రిక ).** దోమ కాటు ఆరోగ్యానికి చేటు అని బేతంచర్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు మలేరియా సబ్ యూని ట్ అధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో దోమకాటు వలన కలిగే జ్వరాలు మరియు దోమల నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.వర్షాకాలం కాబట్టి అందరూ దోమల నివారణకు సహకరించాలని నీటి నిల్వ ప్రాంతాలలో దోమ లార్వా లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం నీటి విలువ తొట్లను పూర్తిగా కడిగి ఆరబెట్టి తిరిగి కొత్త నీటిని నింపు కోవాలని ఆయన తెలియజేశారు.శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపల్ అబీదా బేగం మరియు స్కూలు ఉపాధ్యాయునీలు మరియు ఆరోగ్య సహాయకులు రామాంజనేయులు, విజయ కుమార్ స్కూల్ విద్యార్థిణి, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజలకు సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పొడిగించిన గడువు తో సద్వినియోగం చేసుకొని త్వరగా పూర్తి చేయాలి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం బిలేకల్ గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావాలని, ఇక్కడ కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి ఉన్న సమస్యలను ప్రశాంతంగా విని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వారికి అర్థమయ్యే రీతిలో వివరించి వారిని సంతృప్తి పరిచే విధంగా వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది హాజరును సమీక్షించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరుగుతున్న పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న మ్యాపింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఏ.ఎస్.డి.డి లకు చెందిన ఓటర్ల ను బిఎల్ఎ ల సహకారంతో అన్ని ప్రమాణాలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొడిగించిన గడువును పూర్తిగా సద్వినియం చేసుకొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.తల్లికి వందనం కు సంబంధించి ఉన్న మ్యాపింగ్ ప్రక్రియ సమస్యలను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాల జిల్లా అధికారి భాస్కర్ నాయుడు , ఆస్పరి మండల డెవలప్మెంట్ అధికారి గీత వాణి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి జ్ఞాపకార్థం ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ పరికరాలు

బనగానపల్లె మండల పరిధిలోని నందివర్గం ఉన్నత పాఠశాలలో 1975 సంవత్సరం లో పదో తరగతి నభ్యసించిన పూర్వ విద్యార్థి దివంగత ఆర్.యూ.ఎన్. కృష్ణమూర్తి స్మారకార్థంగా, వారి సతీమణి సుమలత పాఠశాలకు శుక్రవారం సుమారు రూ.6 లక్షల విలువైన 20 కంప్యూటర్ పరికరాలను కంప్యూటర్ ల్యాబ్ అభివృద్ధికి విరాళంగా అందజేశారు. కార్యక్రమములో మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి, విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉమా మహేశ్వరరావు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కడపలో చలగాటమాడుతున్న కరోనా

## పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పి. జయచంద్రారెడ్డి




**కడప జులై 17** రాష్ట్రంలో కరోనా రోజురోజుకు చెలగాటమాడుతుందని నిత్యం కేసులు పెరుగుతున్నాయి. కానీ కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపానా పోలేదని వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి జయ చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ లో వైద్య వ్యవస్థ అనేది భ్రష్టు పట్టిపోయిందని తెలిపిందన్నారు. అందులో భాగంగా కడప లో కరోనా చెలగాటమాడుతుంటే జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాని జిల్లా అధికార యంత్రాంగం గాని కరోనా పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణలో 10 లక్షల జనాభా కు 144 మెడికల్ సీట్లు ఉంటే ఆంధ్రప్రదేశ్లో 10 లక్షల జనాభాకు 66 మెడికల్ చిట్లే ఉన్నాయన్నారు. దీనివలన ఆంధ్రప్రదేశ్లో కరోనా రోజు రోజు పెరుగుతుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు. కొత్త పింఛన్లు గాని కొత్త ఇల్లు కానీ ఇవ్వలేదు. ప్రతిపక్షాలను కక్ష సాధింపు చర్యలకు చేస్తున్నారు తప్ప ప్రజలకు సేవ చేయడానికి జిల్లా అధికార యంత్రం గాని ఉపయోగించలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ కమిషన్ల కోసం పనులు చేస్తున్నారే తప్ప ప్రజలకు సేవ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సంయుక్త కార్యదర్శి నిరంజన్ రెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి... ఏపీ రైతు సంఘం



**బనగానపల్లె జులై 17 నంది పత్రిక** ఈ సంవత్సరము ఎల్ ని నో ప్రభావంతో తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల్లో రైతులు అరకొరగా సాగు చేసిన పంటలకు బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారెడ్డి జి .సోమన్న మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం తో వర్షాలు తక్కువగా పడడం తో రైతులు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఈ పరిస్థితుల్లో రైతులతో పంటల భీమా నగదు చెల్లించాలని వ్యవసాధికారులతో చెప్పించడం సరికాదని అన్నారు.గత ప్రభుత్వము కరోనా సమయం లోను ప్రభుత్వమే రైతుల పంట బీమా ప్రీమియం చెల్లించిందని గుర్తు చేశారు. రైతులకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రైతులపై భారం మోపడం తగదని పుట్టెడు కష్టాలతో ఉన్న రైతన్నకు ప్రభుత్వం అండగా ఉండాలని బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి రైతన్న ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ విశయమై వ్యవసాయధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిశీచాలని వారన్నారు సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య..మండల సమితి సభ్యులు శివ నాగయ్య..రైతు మద్దిలేటి పాల్గొన్నారు..

# పుష్పగిరిలో భక్తులకు అన్నదాన సేవ అందించిన గండ్లూరి నాగసుబ్బారెడ్డి కుటుంబం...

## ఆషాఢ మాసం తొలి శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతోనిర్వహించిన సేవా కార్యక్రమం



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** ఆదినిమ్మయాపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు గండ్లూరి నాగసుబ్బారెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో పుష్పగిరి సమీపంలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం వడ్డించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గోటూరు ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకుడు సుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, ఆర్ట్స్ కళాశాల మాజీ చైర్మన్ మజ్జిగ నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ యాక్టివ్ సభ్యుడు పత్తూరు వెంకటసుబ్బయ్య, ఖాజీపేట మండల బీసీ సెల్ కార్యదర్శి బత్తల నాగమల్లేష్ యాదవ్తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓంకారాన్ని సందర్శించిన జిల్లా ఫారెస్ట్ అధికారి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 17 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానాన్ని నంద్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి చైతన్య కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్, దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి పూర్ణకుంభంతో ఫారెస్ట్ అధికారికి స్వాగతం పలికారు. ఫారెస్ట్ అధికారి చైతన్య కుమార్ రెడ్డి సిద్దేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఫారెస్ట్ అధికారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి నాసిర్ ఝా, ధర్మకర్తల మండలి సభ్యులు అయితా చంద్రశేఖర్, అర్చకులు భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్..

## మూడు లక్షల 24 వేల రూపాయలు రికవరీ చేసిన పోలీసులు..



**పాణ్యం జులై 17 . నంది పత్రిక:** మండలంలోని కొండ జూటూరు గ్రామంలో ఇంటి తాళాలు పగలగొట్టి డబ్బులు కాజేసిన ముద్దాయిని పోలీసులు అరెస్టు చేసి,మూడు లక్షల 24 వేల రూపాయలు,ఒక సెల్ ఫోన్ రికవరీ చేయడం జరిగిందని పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.సీఐ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన కొండజూటూరు గ్రామానికి చెందిన వన్నం విజయలక్ష్మి ఇంటిలో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బును దొంగలించారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.పోలీసులు సీసీ ఫుటేజ్ సాంకేతిక ఆధారాలు సేకరించిన తర్వాత అదే గ్రామానికి చెందిన మంజలి వెంకటరమణను అరెస్టు చేసి విచారించగా అతని వద్దనుండి రూ.3,24000 నగదుతో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.త్వరితగతిన కేసును చేదించినందుకు పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ని ఎస్పీ సునీల్ షోరాన్,ఏఎస్పి సుస్మిత ప్రత్యేకంగా అభినందించారు.ఇంటి తాళాలను ఇంటి బయట గూళ్లలో, బట్టల కింద,బాత్ రూమ్ గూళ్ళలో ఇతరులకు సులభంగా కనిపించే ప్రదేశాల్లో ఉంచకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు.

# దిశా సమీక్ష సమావేశం




శుక్రవారం ఉదయం కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రారంభమైన "దిశా" (జిల్లా అభివృద్ధి సమన్వయ & పర్యవేక్షణ కమిటీ) సమీక్షా సమావేశం. సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై.ఎస్. అవినాష్ రెడ్డితో పాటు హాజరైన జెడ్పి చైర్మన్ ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, ఇతర ప్రజాప్రతినిధులు. సమావేశంలో ముందుగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అతిథులకు ముఖ్య అతిథులకు వివరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. అనంతరం అజెండాలో పొందుపరిచిన అంశాల వారీగా జిల్లాలో ఆయా శాఖల్లో సాధించిన ప్రగతిని సమావేశంలో వివరిస్తున్న సంబందిత శాఖల అధికారులు.

# పొన్నాపురం,పొన్నాపురం కాలనీ ప్రజలకు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలి




**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం, పొన్నాపురం కాలనీ లో నివసిస్తున్న ప్రజల కోసం స్మశాన వాటిక నేటి వరకు లేకపోవడం చాలా దుర్మార్గమని, ముఖ్యం గా దళితులకు జీవో నెంబర్ 1235 ప్రకారం 2 ఎకరాల స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్మార్ నాయక్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, 19వ వార్డు ప్రజలు వీరసేన,బంగారయ్య, గుండయ్య, శ్యామ్ సుందరరావు, సుదర్శన్, సుధాకర్, రామకృష్ణ లతో కలిసి 19వ వార్డు సచివాలయం జతీశీ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని కేవలం మాటల గారడితో దళితులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలను పలకడం తప్ప ఏమాత్రం దళితుల అభివృద్ధికి కృషి చేయడం లేదని అన్నారు.ముఖ్యంగా నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం, పొన్నాపురం కాలనీలో దళితులు నివసిస్తున్న కాలనీలలో నేటి వరకు రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడం చాలా దుర్మార్గమని, అదేవిధంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చనిపోయిన చోట కూడా ప్రశాంతంగా పూర్తి పెట్టేందుకు ఆరు అడుగుల స్థలం కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమని ముఖ్యంగా ఈ వార్డులో నివసిస్తున్నా దాదాపు 7వేల మంది ప్రజలకు కేవలం నాలుగు సెంట్లలో స్మశాన వాటిక ఉందంటే ఏ విధంగా ఎక్కడ పూడ్చి పెట్టాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో పూడ్చిపెట్టిన శవాలు ప్రక్కనే ఉన్న కాలువలలో కొట్టుకొని పోతున్నాయని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే జీవో నెంబర్ 1235 ప్రకారం దళితులకు స్మశాన వాటిక కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని లేనిపక్షంలో దళితులను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కరాటేలో జాతీయ స్థాయికి ఎంపికైన ఉన్నత పాఠశాల విద్యార్థిని

**బనగానపల్లె జులై 17నందిపత్రిక** స్థానిక బనగానపల్లె బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీలో కరాటే శిక్షణ పొందుతూ ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచింది.కుమిటే 37 కిలోల బరువు విభాగం (1213 సంవత్సరాల గర్ల్స్ యూత్ కేటగిరీ)లో ప్రథమ స్థానం సాధించి, ఆగస్టు 7, 8, 9 తేదీలలో జరిగే కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్ ) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ప్రసాద్‌రావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు వై. లక్ష్మణమూర్తి, ఎన్. రామ్‌మోహన్‌రెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బసవ ప్రసాద్, శ్రీరాములుతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థినికి శిక్షణ అందించిన జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ కోచ్‌లు డి. కళ్యాణ్ బాబు మరియు ఎం. సూర్య వంశీలను ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రజా సౌకర్యాలకు భంగం కలిగించే నిర్మాణాలపై సమగ్ర పరిశీలన అవసరం: ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీస్ సెక్రటరీ కారు ప్రవీణ్ బాబు



**పోరుమామిళ్ల, జులై 17: (నంది పత్రిక)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలోని రెవెన్యూ ప్రాంగణం ప్రజలకు అత్యంత కీలకమైన ప్రభుత్వ సేవా కేంద్రంగా ఉంది. ఈ ప్రాంగణంలో చేపట్టే ఏ నిర్మాణమైనా ప్రజల రాకపోకలకు, అత్యవసర సేవలకు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీస్ సెక్రటరీ కారు ప్రవీణ్ బాబు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. ప్రస్తుతం మాత్రమే కాకుండా రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున, విశాలమైన ప్రధాన ప్రవేశ ద్వారం తప్పనిసరిగా కొనసాగించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, విపత్తు నిర్వహణ బృందాలు, ఇతర ప్రభుత్వ వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా లోపలికి చేరుకునే అవకాశం ఉండాలని, ప్రజల ప్రాణాలు మరియు భద్రతకు సంబంధించిన అంశాల్లో రాజీ పడకూడదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు, వివిధ ప్రభుత్వ సేవల కోసం వచ్చే రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించే విధంగా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు.ప్రజా ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసమే వినియోగించబడాలి తప్ప, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ఎలాంటి చర్యలు ఉండకూడదని ఆయన అన్నారు. వివాదాలకు తావు లేకుండా అధికారులు అన్ని కోణాల్లో పరిశీలించి, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, రెవెన్యూ ప్రాంగణంలోని ప్రధాన ముఖద్వారం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా యథాతథంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీస్ సెక్రటరీ కారు ప్రవీణ్ బాబు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు తెలియజేశారు

# దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ హామీ



**పోరుమామిళ్ల, జూలై 17 (నంది పత్రిక):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గౌరవ జవహర్ శుక్రవారం బ్రహ్మంగారి మఠం కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా ఉదయం 10 గంటలకు వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.సమావేశంలో దళితుల పట్ల కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని నాయకులు ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన జవహర్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో మాట్లాడి దళితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దళితుల హక్కుల పరిరక్షణకు ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాదరావు, సగిలి విజయ్‌కుమార్, నారిపోగు మనోజ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బండి ఓబులేసు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ముత్యాల చినరాయుడు, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు మొరతోటి ఆలివర్, సీనియర్ దళిత నాయకులు ఓబయ్య, కడుగు ప్రసాద్, చాటకొండ రవి, చాటకొండ గురయ్యతో పాటు దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కస్తూరిబా పాఠశాలను సందర్శించిన డీఈవో, డి సి డి ఓ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 17:** నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, కస్తూరిబా పాఠశాలలకు సంబంధించిన డిసిడిఓ జ్యోతి శుక్రవారం బండి ఆత్మకూరు లోని కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ జనార్దన్ రెడ్డి పాఠశాల లోని అన్ని తరగతులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సంవత్సరానికి సంబంధించి పాఠశాలలో ఎన్ని కొత్తగా అడ్మిషన్లు వచ్చాయని ఇన్చార్జి ప్రిన్సిపాల్ అనురాధను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల గౌరవంగా మసలుకోవాలని సూచించారు. డి సి డి ఓ జ్యోతి పాఠశాలల్లోని వంటగదులను పరిశీలించారు. పిల్లలకు పరిశుభ్రమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద కూడా పాల్గొన్నారు.



## శాంతిరామ్ కళాశాల విద్యార్థినికి ప్రతిష్టాత్మక ఏడబ్లుఎస్ స్టూడెంట్ బిల్డర్ గ్రూప్ లీడర్ గుర్తింపు



**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ ) మూడవ సంవత్సరం విద్యార్థిని పి. మెహరునిషా ప్రతిష్టాత్మక అమెజాన్ వెబ్ సర్వీసెస్ స్టూడెంట్ బిల్డర్ గ్రూప్ లీడర్ గా ఎంపికై కళాశాలకు అరుదైన గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ ఎంపికను అమెజాన్ వెబ్ సర్వీసెస్ అధికారికంగా ధృవీకరించింది .ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల్లో క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యాలు, సాంకేతిక నాయకత్వ లక్షణాలు మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నిర్వహిస్తున్న ఏడబ్లుఎస్ స్టూడెంట్ బిల్డర్స్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ అవకాశం లభించింది.స్టూడెంట్ బిల్డర్ గ్రూప్ లీడర్‌గా పి. మెహరునిషా కళాశాలలో క్లౌడ్ కంప్యూటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, టెక్నికల్ సెమినార్లు, హ్యాండ్స్-ఆన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులను క్లౌడ్ టెక్నాలజీలు, సర్టిఫికేషన్లు మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల వైపు ప్రోత్సహించనున్నారు. అలాగే కళాశాలలో స్టూడెంట్ కమ్యూనిటీని బలోపేతం చేస్తూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలనుపెంపొందించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు, ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం, డీన్లు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు మూడవ సంవత్సరం విద్యార్థిని పి. మెహరునిషాను అభినందించారు. ఆమె సాధించిన ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తుందని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొని విశిష్ట విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ఎల్లప్పుడూ క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు నాణ్యమైన శిక్షణను అందిస్తూ, ప్రపంచ స్థాయి అవకాశాలను కల్పించడంలో ముందంజలో కొనసాగుతోంది.

## నందమూరి నగర్ స్మశాన సమస్యను పరిష్కరించండి



**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (నంది పత్రిక ):** స్థానిక నందమూరి నగర్ లోని దళితుల సమస్యల పైన సర్వే చేయడం జరిగింది. ఆ సర్వేలో అనేక సమస్యలు దళితులు మరియు పేద ప్రజలు తెలియజేశారు. ముఖ్యంగా దళితులు అక్కడ వారికి స్మశాన వాటిక ఎక్కడుందో తెలియదు కొందరికి. ఉన్న స్మశాన వాటిక 2004లో హిందూ ముస్లిం క్రిస్టియన్లకు మూడున్నర ఎకరాలు వారికి కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటికీ స్మశాన వాటిక ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం చాలా దుర్మార్గం అదే విధంగానే చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇదిగో చేస్తున్న అంటున్నారు. తప్ప ఏమాత్రం పట్టించుకోవడం లేదు. స్మశానం వాటిక లోపలికి వెళ్లడానికి కూడా కనీసం దారి కూడా లేనటువంటి పరిస్థితి పైపులు వేస్తామని చెప్పి పెద్ద ఎత్తున గుంతలు తొవ్వేరే కానీ ఇంతవరకు పైపులు వేసిన పరిస్థితి కూడా లేదు. అదే విధంగానే ఒక వ్యక్తి చనిపోతే తీసుకొని అవతలికి వెళ్లాలన్నా కూడా దారి లేనటువంటి పరిస్థితి అయితే 2004లో సాంక్షన్ చేసినటువంటి స్మశాన వాటికకు ఇప్పటిదాకా ఎందుకు సౌకర్యాలు కల్పించలేదు కేటాయించిన నిధులు ఎక్కడికి వెళ్లాయి అంటూ ప్రశ్నించిన నాయకులు అదేవిధంగానే దళితవాడలలో కాలవల సమస్యలు మరియు రోడ్డు సమస్యలు వీధిలైట్ల సమస్యలు కూడా విపరీతంగా ఉన్నాయి. వాటిని ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని డివైఎఫ్ఐగా అధికారుల ప్రశ్నిస్తున్నామని వారు అన్నారు. తక్షణమే దళిత పేదవాడలో ఉన్న సమస్యలను పరిష్కరించకుంటే నందమూరి నగర్ లో ఉన్న ప్రజలను మరియు దళితులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని చేపడతామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ఎస్. శివ మరియు పాస్టర్ అసోసియేషన్ సెక్రెటరీ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, ఫయాజ్, ఇర్ఫాన్, రమేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి...

### అధిక లాభాలు వస్తాయనే దురాశకులోనై సైబర్ నేరాల బారిన పడవద్దు..... జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, జూలై 17(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇటీవల అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్, ఫోన్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు మరియు మొబైల్ యాప్‌ల ద్వారా పెట్టుబడి పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల ద్వారా మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీసు అధికారులు తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో మరియు పట్టణాలలో విస్తృతంగా అవగాహన సదస్సులు చేపట్టడం జరుగుతుంది. కానీ కొంతమంది వ్యక్తులు అత్యాశకు గురై సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోతున్నారు. కావున క్రింది జాగ్రత్తలు పాటించి సైబర్ నేరాలకు గురి కావద్దని తెలియజేయడం జరుగుతుంది.

**మీ భద్రత కోసం ఈ సూచనలు పాటించండి:**

తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడి పథకాలను నమ్మవద్దు.

తెలియని వ్యక్తులు లేదా సంస్థలు పంపిన లింక్‌లను క్లిక్ చేయవద్దు.

ధృవీకరణ లేని యాప్‌లు లేదా వెబ్‌సైట్లలో డబ్బు పెట్టుబడి పెట్టవద్దు.

మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ , యూపీ ఐ, పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ చట్టబద్ధమైనదో కాదో తప్పనిసరిగా నిర్ధారించుకోండి.జిల్లాలో ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయండి. లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి.సమీప పోలీస్ స్టేషన్‌ను గాని జిల్లా పోలీస్ కేంద్రంలో గల సైబర్ కార్యాలయాన్ని గాని సంప్రదించండి.

## గోసేవయే గోవిందుడి సేవ గోరక్షణయే ధర్మ రక్షణ.





### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే. ఘనంగా తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**నందికొట్కూరు. జూలై 17 . (నంది పత్రిక ):** భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉన్నదని, గోవును ఒకసాధారణ జంతువులాగా చూడడం మానవీయ దృష్టిఅని, భూమిపై నడయాడే ఒక అపురూప జీవి అనుకోవడం భారతీయమైన ఆలోచన అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, మారుతీనగర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంనందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సామూహిక గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు జూలకంటి రవితేజ శర్మ ఆధ్వర్యంలో వేదోక్తంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి మూడు రోజులుపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, శ్రీ వేంకటాచల మహత్యంపై చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపట్ల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కౌన్సిలర్ జి.భాస్కర రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తి.తి.దే. ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, సాయిరాం కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,

స్కాలర్స్ ఇ. మీ. ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కాళ్ళూరి శ్రీలక్ష్మి, ఎల్. రామలక్ష్మయ్య, రామానాయుడుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రి-నీట్ లో రావుస్ విద్యార్థుల ప్రభంజనం



**నంద్యాల సిటీ బ్యూరో, జూలై17(నంది పత్రిక):–** ఎన్టీఏ వారు గురువారం ప్రకటించిన రి -నీట్ ఫలితాలలో రావుస్ విద్యార్థులు ఇంటర్, లాంగ్ టర్మ్ నుండి నలుగురు విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించారని కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు, డైరెక్టర్ ఏ.మోని చంద్ర శుక్రవారం తెలిపారు. నార్ల హాసిని (హాల్ టికెట్ నెంబర్ 260410139026) అనే విద్యార్థిని 720 మార్కులకు గాను 571 మార్కులు సాధించినట్లు తెలిపారు అలాగే జీ. వెంకట మనోహర్ (హాల్ టికెట్ నెంబర్ 260410946062) అనే విద్యార్థి 501 మార్కులు, మిద్దె వైష్ణవి( హాల్ టికెట్ నెంబర్ 260410207994) 397 మార్కులతో నలుగురు ఇంటర్ మరియు లాంగ్ టర్మ్ నుండి సీట్లు సాధించి నంద్యాలలో చరిత్ర సృష్టించారని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా జాతీయస్థాయి అధ్యాపక బృందం చే నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. నీట్ 2027లాంగ్ టర్మ్ కోచింగ్ ను నంద్యాలలో మొట్టమొదటిసారిగా శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్నింగ్ ప్రోగ్రాము ద్వారా క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రి – నీట్ పరీక్ష నందు 300 మార్కులు దాటిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా లాభాన్ని నంద్యాల జిల్లా విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకొనవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ మరియు నీట్ అధ్యాపకు బృందం బ్యాటరీ విద్యార్థులు పాల్గొన్నారు

## రైతు దగా‘ కూటమి ప్రభుత్వం!

**పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి**

**ప్రభుత్వాల తీరు మారకపోతే రైతు కాడి కింద పడేయడం ఖాయం**

**వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి డిమాండ్**



**నందిపత్రిక –ప్యాపిలి** రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ‘రైతు దగా‘ ప్రభుత్వంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులపై పైసా కూడా భారం పడకుండా పంట బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించిందని ఆయన గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా పంట బీమా ప్రీమియం వసూలు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాత** ఇప్పటికే రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగి పెట్టుబడి ఖర్చులు భారమయ్యాయి.

వర్షాలు కురవక చేతికొచ్చే పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయి. ఖరీఫ్‌లో వర్షాభావం వల్ల మొలకలు దెబ్బతిని, రైతులు మళ్లీ విత్తనాలు వేయాల్సిన దారుణమైన పరిస్థితి ఏర్పడింది.ఇలాంటి సంక్షోభ సమయంలో రైతుల వద్ద చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితుల్లో, పంట బీమా ప్రీమియం పేరుతో డబ్బులు వసూలు చేయడం వారిపై మరింత భారం మోపడమేనని దుయ్యబట్టారు.“రైతుల సంక్షేమమే మా ప్రాధాన్యత అని చెప్పుకోవడం కాదు... చేతల్లో చూపించాలి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలి.

**ప్రభుత్వాలకు ఇది తగదు!** సాగునీటి సమస్యలు, గిట్టుబాటు ధరలపై అనిశ్చితి, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు రైతును సంక్షోభంలోకి నెట్టేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని హితవు పలికారు. ప్రభుత్వాల తీరు ఇలాగే ఉంటే రైతులు సాగును వదిలేసి, కాడి కింద పడేయాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్నారు. అన్నదాత గనుక కాడి కింద పడేస్తే దేశ ప్రజలకు ఆహార భద్రత కరువవుతుందని హెచ్చరించారు.

**పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలి.**

వర్షాభావ ప్రాంతాలను వెంటనే గుర్తించి, కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి.కరువు ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలి.

**రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ తక్షణమే విడుదల చేయాలి.**

పంట నష్టాలను క్షేత్రస్థాయిలో అంచనా వేసి, బాధితులకు తగిన పరిహారం చెల్లించాలన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

### మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచాలి - ఎంపిడిఓ మేరీ



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను, ఎలిమెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభనైపుణ్యాలను స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా మూత్రశాలలు, మరగుదోడ్లను పరిశీలించారు. అనంతరం ఆమె ‘మాట్లాడుతూ విద్యార్తుల అర్థవంతమైన రీతిలో బోధన చేయాలన్నారు. అదేవిధంగా మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ సమస్యలపై ఛలో కలెక్టరెట్.

### సమస్యల పరిష్కారం కొరకు జరిగే ధర్నాలో పాల్గొని విజయ వంతం చేయండి -- సిఐటీయు.

**బేతంచెర్ల జులై 17 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలము లోని ట్రాన్స్ పోర్ట్ కార్మికులు మరియు ట్రాన్స్ పోర్ట్ ఆధారిత కార్మికులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల,రోజు రోజుకు పెంచుతున్న డీజల్, పెట్రోల్,ట్యాక్సులు టోల్ ట్యాక్సు, స్పేర్ పార్ట్స్ మరియు ముఖ్యంగా అమాంతంగా పెరుగుతున్న నిత్యావసరాల సరుకుల ధరల వల్ల, లారీ తదితర వాహనాల యజమానులు వాహనాలకు బాడుగలు గిట్టక పోవడం వల్ల, లోన్లో తీసుకున్న నెలసరి కంతులు కట్టలేక, వాహనాలను అమ్ము కొను చున్నారు.ఈ ప్రభావం డ్రైవర్ల ,క్లీనర్ల కుటుంబాల బ్రతుకు తెరువు ఇబ్బంది కర పరిష్టితులలో కొట్టు మిట్టాడుతున్నది.అంతే గాక ట్రాన్స్పోర్ట్ పై ఆధార పడి బ్రతుకు తున్న, వివిధ రకాల కార్మికుల జీవన పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని,బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) ప్రధాన కార్యదర్శి బి. రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు.అందుకొరకై జిల్లాలోని ట్రాన్స్ పోర్ట్ కార్మికులు,ఆధారిత కార్మికులు వారి సమస్యల పరిష్కారం కొరకు,సీఐటీయు జిల్లా కమిటి పిలుపు మేరకు, జులై 30 న జరిగే,నంద్యాల కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయ ప్రధం చేయాలని కార్మికులకు పిలుపు నిస్తూ, కర పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గంగ శ్రీనివాసులు, ఎస్.షబ్బీర్,శశి ధర్, షాషావలి,హుసేన్ వలి, జయ నాయక్ మహబూబ్ బాష, బాల నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వేలన్నీ త్వరితగతిన పూర్తిచేయాలి

### - ఎంపీడీవో మేరి



**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ సర్వేను సిబ్బంది వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ మేరి, సచివాలయాల డీప్యూటీఎంపీడీఓ కెపీఆర్ శర్మలు సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ గువ్వలకుంట్ల, డీప్యూటీ ఎంపీడీఓ దుద్యాల–1 స్వర్ణగ్రామ కార్యాలయాలను తనిఖీ చేశారు. ముందుగా హాజరు రిజిస్టర్లు, సాధారణ సెలవుల రిజిస్టర్లు, అకౌంట్ రిజిస్టర్లు, మూమెంట్ రిజిస్టర్లులను తనిఖీ చేశారు. అదేవిధంగా అక్షరాంధ్ర వాట్సప్ మనమిత్ర ట్రైగింగ్, ఇతర సర్వేలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సూచించారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ ఎంపికలను సద్వినియోగం చేసుకోవాలి:

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.




**ఆత్మకూరు, జూలై 17 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా ఎంపికలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి . శుక్రవారం నంద్యాల జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) ఎం.ఎన్.వి. రాజు. తో అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడాకారులకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జూలై 25వ తేదీన ఆత్మకూరులోని కెవికె స్టేడియంలో అమరావతి ఛాంపియన్ సెలెక్షన్లు నిర్వహించబడ్డాయి. శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన 17 నుంచి 23 సంవత్సరాల వయస్సు గల యువతి, యువకులు ఈ ఎంపికల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ఈ వినియోగించుకొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా క్రీడ అధికారి అభివృద్ధి ఎం.ఎన్.వి. రాజు మాట్లాడుతూ, అర్హత కలిగిన క్రీడాకారుల నిర్ణీత తేదీకి అవసరమైన ఎంపికలలో పాల్గొనాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా , ప్రతినిధులు మహబూబ్, జబ్బార్, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాశింతలలో ఘనంగా వరుణయాగం



**ఆళ్లగడ్డ, ప్రతినిధి జులై 17 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ శివారులోని కాశింతల క్షేత్రంలోని కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధి నందు శుక్రవారం వరుణ యాగం ఘనంగా నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించి ఆళ్లగడ్డ ప్రాంతం పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని ఆకాంక్షిస్తూ ఆళ్ళగడ్డ పట్టణ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, కంపెనీ ఎంప్లాయిస్ కలిసి ఈ వరుణ యాగం నిర్వహించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పెద్ద చింతకుంట చెందిన పురోహితులు వారణాసి ప్రసాద శర్మ ఈ వరుణ యాగాన్ని శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలశ స్థాపన, ఉద్వాసన, ప్రోక్షణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కలశాలను తలపై పెట్టుకుని కాశీనాయన గంగమ్మ శివయ్య ,శివుని శిఖర కలశాలకు కుంభాభిషేకం నిర్వహించారు. దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో యాగం జరిపారు. హాజరైన భక్తులందరికీ మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజెటిరంగేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది:

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

**జిల్లా కలెక్టర్, ఎస్పీ సమక్షంలో 480 అర్జీల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి హామీ**

**వెలుగోడు, జూలై 17 (నంది పత్రిక):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శుక్రవారం వెలుగోడు మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (వన్ మంత్ ఫోర్ విజిట్) కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నుంచి ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో పాటు శాఖ వివిధ జిల్లాల అధికారులు ఉన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం 480 అర్జీలను స్వీకరించిన అధికారులు శాఖల వారిగా బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిర్దేశిత గడువులోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై అన్ని శాఖల అధికారులు అక్కడికి తీసుకొచ్చి సమస్యలకు పరిష్కారం చూపించడమే ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలలో జాప్యం లేకుండా చర్యలు తీసుకున్న అధికారులను పరిశీలించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీసు శాఖకు వచ్చే ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు ప్రజల వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ స్పందనపై హాజరైన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# జూలై 25న ఆస్పరిలో సీఎం పర్యటన





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఈ నెల 25వ తేదీన ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించనున్న "సంజీవని" కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆస్పరి మండల కేంద్రం ఆలూరు రోడ్డులో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, పార్టీ క్యాడర్ సమావేశ స్థలం, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా, భద్రతా నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని తెలిపారు. వాహనాల రాకపోకలకు అనువుగా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని పోలీసు అధికారులకు సూచించారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి, అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ మార్గాలపై ముందస్తు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లే రహదారులను పరిశీలించిన కలెక్టర్, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే పనులు చేపట్టి కార్యక్రమానికి ముందే పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలన లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా,ఆర్డీవో చిన్న ఓబులేసు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మనాభ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలో ఆదోని పర్యటిస్తున్న నారా లోకేష్.



**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన ఆదోని యువ నాయకులు మారుతి నాయుడు.**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆదోని యువత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించి, భవనాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం పనులను వెంటనే పునఃప్రారంభించి, దానికి అనుబంధంగా విశాలమైన క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేటగిరీ-1 మరియు కేటగిరీ-2 పాఠశాలల్లో తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత ఉన్నందున, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకొనివెళ్లి ఈ వినతులపై స్పందించిన నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే ఆదోని డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు వేగవంతం చేసి,త్వరలోనే నిధులు కేటాయించి భవనాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యకర్తలతో సమావేశం కోసం త్వరలోనే ఆదోనిలో పర్యటించనున్నట్లు నారా లోకేష్ కు మారుతి నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు వన్నెల లోకేష్ పాల్గొన్నారు.



# శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ లో చిమ్మచీకట్లు

# రాత్రి 6:30 దాటితే గుండె దడదడ!







**అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట.. విషసర్పాల భయం, దొంగతనాల ఇలాకాగా మారిన కాలనీ!**

**"మా నెంబర్లు ఎవరిచ్చారు?" అంటూ కసురుకుంటున్న లైన్‌మెన్లు.. విద్యుత్ శాఖాధికారుల తీరుపై కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!**

**నంది పత్రిక, కల్లూరు న్యూస్** శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీ నివాసితులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోయింది. సాయంత్రం 6:30 గంటలు దాటిందంటే చాలు, ఇళ్ల నుంచి బయటకు రావడానికి కాలనీవాసులు జంకుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అడుగు బయటకు పెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు.

**వైర్లు టచ్ అయి మొరాయిస్తున్న దీపాలు.. పెరిగిన దొంగతనాలు:** ప్రస్తుతం వర్షాకాలం, ఈదురు గాలుల సీజన్ కావడంతో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తాకి షార్ట్ సర్క్యూట్ జరిగి వీధి దీపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. చీకటిని ఆసరాగా చేసుకుని కాలనీలో దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పనులకు వెళ్లి సాయంత్రం ఒంటరిగా ఇళ్లకు వచ్చే మహిళలు, విద్యార్థినులు భయంతో అల్లాడిపోతున్నారు.

**ప్రాణాలు గుప్పిట్లో నివాసితులు:** చీకటి కారణంగా పొదల్లో నుంచి విషసర్పాలు, తేళ్లు ఇళ్లలోకి, రోడ్లపైకి వస్తున్నాయని, వాటి కాటుకు గురవుతామేమోనని నివాసితులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. కరెంట్ ఆఫీసు చుట్టూ తిరిగి అలసిపోయామని, ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా స్థానిక విద్యుత్ సిబ్బంది కానీ, అధికారులు కానీ కనీసం స్పందించిన పాపాన పోలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.

**లైన్‌మెన్ల నిర్లక్ష్యం.. బాధ్యతారహిత సమాధానాలు:**

కాలనీలో సమస్య వచ్చి లైన్‌మెన్లకు ఫోన్ చేస్తే వారు కనీసం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. "మా నెంబర్లు మీకు ఎవరిచ్చారు? మాకెందుకు ఫోన్ చేస్తున్నారు? ఆఫీసులో కంప్లైంట్ నెంబర్ ఉంటది, అక్కడ ఇచ్చి వెళ్ళండి" అంటూ విసిగించుకుంటున్నారు. నిజానికి కంప్లైంట్ నెంబర్ అనేది ఫీల్డ్‌లో ఉండే లైన్‌మెన్ దగ్గర ఉండాలి కానీ, దాన్ని ఆఫీసుకే పరిమితం చేసి ప్రజలను తిప్పలు పెడుతున్నారు. ఒకవేళ ఫోన్ ఎత్తినా... "సరేలే.. వస్తాం, చేస్తాం, చూస్తాం, చేద్దాంలే.." అంటూ నిర్లక్ష్యంగా, కాలయాపన చేస్తూ మాట్లాడుతున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాలనీవాసుల ప్రధాన డిమాండ్లు:**

**తక్షణ స్పందన:** ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలను పునరుద్ధరించాలి.

**శాశ్వత పరిష్కారం:** వర్షాకాలంలో వైర్లు టచ్ కాకుండా శాశ్వత సాంకేతిక పరిష్కారం చూపాలి, తద్వారా ఈ సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి.

**కఠిన చర్యలు:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజలతో బాధ్యతారహితంగా మాట్లాడుతున్న సదరు లైన్‌మెన్లు, సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

**రక్షణ కల్పించాలి:** రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలి.



# ప్రజల హక్కులకు భంగం కలిగించే నిర్మాణాలను అడ్డుకోవాలి:

### బండి ఓబులేసు టి డి పి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు



**పోరుమామిళ్ల, జూలై 16: (నంది పత్రిక)**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెవెన్యూ ప్రాంగణంలో మైదుకూరు రోడ్డు వైపున ఉన్న ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జరుగుతున్న ఏర్పాట్లు వివాదాస్పదంగా మారాయి. ప్రభుత్వ రికార్డుల్లో ప్రజల రాకపోకల కోసం ప్రధాన ముఖద్వారంగా ఉన్న ప్రాంతాన్ని లీజు పేరుతో ఆక్రమించి నిర్మాణం చేపట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజల అవసరాలకు ఉపయోగపడుతున్న ప్రధాన ప్రవేశ మార్గాన్ని మూసివేసే విధంగా నిర్మాణం చేపట్టడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.రెవెన్యూ ప్రాంగణంలో తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది రైతులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వివిధ పనుల నిమిత్తం అక్కడికి వస్తుంటారని తెలిపారు. ప్రధాన ముఖద్వారం మూసివేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలోని ఐదు నుంచి ఆరు పోలింగ్ బూతులకు సంబంధించిన దాదాపు 5 వేల మంది ఓటర్లు ఈ ప్రాంగణాన్ని ప్రధాన రాకపోక మార్గంగా వినియోగిస్తారని, భవిష్యత్తులో ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాలు, అత్యవసర సేవల నిర్వహణలో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, 108 అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర సేవలు కార్యాలయాల వద్దకు చేరుకోవడంలో ఆలస్యం జరిగే ప్రమాదం ఉందని, ఇది ప్రజల ప్రాణ భద్రతకే ముప్పుగా మారే అవకాశముందని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాన్ని జడ్పీ నిధులతో అభివృద్ధి చేసి, అనంతరం లీజు పేరుతో వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఒకరి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తులను, ప్రజల హక్కులు తాకట్టు పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు.ఈ నిర్మాణం కొనసాగితే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని, అవసరమైతే జిల్లా ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసి న్యాయపోరాటం కూడా చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా రెవెన్యూ ప్రాంగణంలోని ప్రధాన ముఖద్వారాన్ని యథాతథంగా కొనసాగించాలని, వివాదాస్పద నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బండి ఓబులేసు ప్రభుత్వాన్ని కోరారు.

# లింగాపురం చెరువులో మట్టి మాఫియా



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 17:** మట్టి దొంగల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. చెరువులలో మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించి గ్రామాలలోనే రైతుల పొలాలకు ధరలు కట్టి అమ్మి మరీ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులలో మట్టిని త్రవ్వి అమ్ముకునేందుకు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి కొందరు గ్రామస్థాయి నాయకులు అధికారం పేరుతో అనుమతి తెచ్చుకొని మరి మట్టిని మనీ బ్యాంకు గా మార్చుకొని సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలోని చెరువులో ప్రోక్ లైనర్ ద్వారా మట్టిని తవ్వించి ట్రాక్టర్ల ద్వారా నింపుకొని ఇతర ప్రాంతాలకు రవాణా చేసుకొని అమ్ముకుంటున్నారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతి లేకుండా చెరువులోకి యంత్రాలు ఎలా ప్రవేశించాయి అన్నది చర్చకు దారి చూస్తూ ఉంది. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెరువులో అక్రమ తవ్వకాలు జరిగిన నేపథ్యంలో, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం అసలు త్రవ్వకాలే జరగలేదు అంటూ తప్పించుకోవడం విమర్శలకు దారితీస్తూ ఉంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని త్రవ్వకాల విషయంలో విచారణ జరిపించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన మెగా జాబు మేళ

**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లాశ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు . బుడ్డా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ కె వి కె స్టేడియం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు జూలై 23వ తేదీన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి ఈ జాబ్ మేళాకు సంబంధించి పట్టణ టిడిపి నాయకులు వేణు, టిడిపి మండల నాయకులు రవీంద్ర, మండల కె డీ సి సి చైర్మన్ షాబుద్దీన్ మాజీ టీడీపీ మండల నాయకులు శివప్రసాద్ రెడ్డి, టీడీపీ మైనార్టీ నాయకులు నాగుర్, మాజీ టీడీపీ ఎంపీటీసీ లు లింగస్వామి, శ్రీను మిగతా టీడీపీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, శంకర్, దినకర్, గంగాధర్ రెడ్డి మరియు మండల టిడిపి నేతలు ఆత్మకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాకు 10ప్రైవేట్ కంపెనీలు ఎస్ ఎస్ కె జి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మణిపాల్ సిగ్న ప్రైవేట్ లిమిటెడ్, హ్యుందాయ్ గ్లోవిస్, యూనికోసాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ ప్లస్, ఫోన్ పే,భారత్ ఫైనాన్స్ ఎంక్లూసన్ ప్రైవేట్ లిమిటెడ్, ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ,సుజల పైప్స్ మరియు టాటా ఎలెక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్ చెందిన హెచ్ ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్ /ఎ/స/ ఎం ఫార్మసీ మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగము చేసుకోగలరని తెలియ జేశారు. వీటికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 9951400588, 9154830286 నెంబరుకు సంప్రదించాలని తెలియజేశారు.




# మెగా పీటీఎం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

### జూలై 24న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 4వ మెగా పీటీఎం నిర్వహణ
### తల్లికి వందనం సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూలై 17(నంది పత్రిక):-** ఈ నెల 24న నిర్వహించనున్న నాలుగో మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ (పీటీఎం)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెగా పీటీఎంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రమే మెగా పీటీఎంను నిర్వహించాలని, కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ద్వారా స్థానికంగా లభించే పర్యావరణహిత సామగ్రితో ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. గతంలో ఎక్కువగా తల్లులే హాజరైన నేపథ్యంలో ఈసారి తండ్రులు కూడా తప్పనిసరిగా పాల్గొనేలా ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి హాజరయ్యేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పీటీఎంపై అన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**తల్లికి వందనం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

తల్లికి వందనం' పథకానికి సంబంధించిన ఆధార్ అనుసంధానం, ఎన్‌పీసీఐ ఇన్‌యాక్టివేషన్, బ్యాంకు ఖాతా - ఫోన్ నంబర్ లింకేజీ, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 76 ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఎంఈఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో సుమారు 2,900 పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యే నేపథ్యంలో అర్హులందరికీ ఒకేసారి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లీప్ యాప్ వినియోగం తప్పనిసరి**

ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల పర్యవేక్షణ తదితర వివరాలు లీప్ యాప్ ఆధారంగానే సమీక్షించబడుతున్నందున యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మెగా పీటీఎం నాటికి ప్రతి తల్లిదండ్రి మొబైల్‌లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు సిద్ధం చేయాలి**

విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను కూడా అందించాలని, ఇంకా పూర్తి కాని ఆరోగ్య పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మెగా పీటీఎంలో రంగవల్లుల పోటీలు, క్రీడా పోటీలు, పునాది అక్షరాస్యత-సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై అవగాహన, ఐఎఫ్‌పీ ప్యానెళ్ల పనితీరు పరిశీలన, విద్యార్థుల కిట్ల పంపిణీ, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రతపై దృష్టి**

పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని ఫొటోలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించాలని, కొనసాగుతున్న మోడల్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం విడుదల చేసే ఏకరీతి మెనూనే అమలు చేయాలని, రాయలసీమ ప్రాంతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన మెనూను పాటించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంటశాలలు, వరండాలను డీప్ క్లీనింగ్ చేసి ఈగలు, అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు.

**గ్రీన్ పాస్‌పోర్ట్, డోనర్ యాప్‌పై ప్రత్యేక దృష్టి**

పాఠశాలల్లో నాటిన మొక్కలకు సంబంధించిన గ్రీన్ పాస్‌పోర్ట్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం పెంచేందుకు డోనర్ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విరాళాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. జూలై 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా పీటీఎంలో తల్లిదండ్రులకు స్వాగతం, లీప్, డోనర్ యాప్‌ల కోసం హెల్ప్‌డెస్క్‌లు, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల వ్యక్తిగత సమావేశాలు, విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, ఎఫ్ఎల్ఎన్ అంశాలపై చర్చలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యా సామగ్రి ప్రదర్శన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, లీప్ యాప్ ప్రదర్శన, డోనర్ యాప్ నమోదు, ముఖ్య అతిథుల సందేశాలు, ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజన వడ్డనతో కార్యక్రమాన్ని ముగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల అభ్యాస నాణ్యతతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# సైబర్ మోసానికి గురైన బాధితుడి కి రూ.4 లక్షలు తిరిగి అందజేత.

### గుజరాత్‌లో నిందితులను గుర్తించారు .
### నిందితుల నుండి నగదు రికవరీ చేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు పట్టణానికి చెందిన దండు నాగరాజు తెలియని యోనో యాప్ లింక్‌ను క్లిక్ చేయడంతో ఆయన మొబైల్ ఫోన్ హ్యాక్ కావడంతో పాటు బ్యాంకు ఖాతా కూడా హ్యాక్ అయింది. దీంతో ఆయన ఖాతా నుంచి సుమారు రూ.4 లక్షలు వివిధ క్రెడిట్ కార్డులకు బదిలీ అయ్యాయి.ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు.కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సహకారంతో డెబిట్ అయిన బ్యాంకు ఖాతాలను సాంకేతికంగా విశ్లేషించి నిందితుల ఆచూకీని గుర్తించారు. కర్నూలు నాలుగవ పట్టణ సీఐ విక్రమ్ సింహా ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ జీసస్‌లతో కూడిన ప్రత్యేక బృందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు వెళ్లారు.

**నిందితులు**

1) యాసిన్ యూసుఫ్ భాయ్ పిపాడ్వాలా మరియు

2) ఆవేశ్ యాసిన్ పిపాడ్వాలాలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని స్థానిక పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.నిందితుల నుంచి సైబర్ మోసం ద్వారా అపహరించిన రూ.4 లక్షలను రికవరీ చేసి అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం బాధితుడు కర్నూలు పట్టణానికి చెందిన దండు నాగరాజుకి అందజేశారు.ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలు తెలియని లింకులు క్లిక్ చేయవద్దని బ్యాంకు వివరాలు ఓటీపీలు పిన్ నంబర్లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అనుమతులు లేని డయగ్నోస్టిక్, పాలి క్లినిక్ లను సీజ్ చేయాలి - ఏఐవైఎఫ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కర్నూలు నగరం తో పాటు జిల్లావ్యాప్తంగా నిర్వహించబడుతున్న డయగ్నోస్టిక్, పాలి క్లినిక్లను వెంటనే సిజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డి యం &హెచ్ ఓ ) వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు ఎం బిసన్న, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ముఖ్యంగా డిఎం&హెచ్ఓ కార్యాలయానికి కూతవేటు దూరంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోకుండా డయగ్నోస్టిక్ ఏర్పాటు చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అని వీటిని సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తా ఉన్న ఇప్పటికీ ముగ్గురు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు( డి ఎం & హెచ్ ఓ ) మారిపోతావున్నారు తప్ప వాటి పైన చర్యలు తీసుకోలేక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు మీరైనా చొరవ తీసుకొని వీటిని సీజ్ చేసే ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు

దీంతోపాటు నగరంలో గల్లి గల్లికి కొంతమంది ప్రవేట్ వ్యక్తులు పాలీ క్లినిక్ పేరుతో క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని కన్సల్టెన్సీగా ఒక డాక్టర్ పేరును కేవలం ప్రచారం కోసం మాత్రమే పెట్టుకుని ఎలాంటి అర్హత లేని వ్యక్తులు వైద్యం చేయడంతో పాటు వారి దగ్గరకు వచ్చిన పేషంట్లకి కమిషన్ల కక్కుర్తి పడి కార్పొరేట్ హాస్పిటల్స్ కి పంపిస్తున్నారని దీనివల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలు వైద్యమనే భ్రమలో తమ సంపాదన పోగొట్టుకోవడమే కాకుండా అవసరం లేకపోయినా వారిచ్చే మందులు వాడి అనారోగ్యాల పాలు అవుతున్నారని కావున ప్రభుత్వ అనుమతి లేని పాలి క్లినిక్లను సీజ్ చేసి వాటి నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## జనతా వారధి కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ సూచనలతో శుక్రవారం కర్నూలు జిల్లా బుధవారపేటలోని పార్టీ కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించిన పలు సమస్యలను బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే టిడిపి విజయం సాధిద్దాం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు,పగిడ్యాల జులై 17( నంది పత్రిక )** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితో టిడిపి విజయం సాధించేలా ప్రతి ఒక్కరు సన్నదంగా ఉండాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పగిడ్యాల మండల కేంద్రంలో టిడిపి మండల విభాగము ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గత ఎన్నికలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి పనులతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు కార్యకర్తల సమన్వయంతో పార్టీ గెలుపునుకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, మండల నాయకులు దామోదర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లోకనందరెడ్డి, వాసిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, గంగన్న, చంద్రేష్, లక్ష్మాపురం గ్రామ నాయకులు మద్దిలేటి గౌడ్, షమీం భాష, పాతకోట వెంకటరెడ్డి, రమణ, విజయ్, ఓ శ్రీనివాసులు, సిరి గౌడ్, హుస్సేన్ సాహెబ్, మరియు క్లస్టర్ ఇంచార్జిలు బూత్ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆలూరు నియోజకవర్గంలో జూలై 25వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎ. సిరి , జాయింట్ కలెక్టర్ నూరల్ ,కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ,ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ప్రతిష్ఠాత్మక "సంజీవని" కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు, బహిరంగ సభ నిర్వహించే ఎలిఫర్డ్ స్థలం, సభా వేదిక, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, వీఐపీ, మీడియా, ప్రజల ప్రవేశనిష్క్రమణ మార్గాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రతి ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన "సంజీవని" ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు.



# వ్యక్తిపై కత్తితో దాడి చేసిన యువకులు అరెస్టు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సమీర్ అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసిన నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో సమీర్ అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడిచేసి పరారయ్యారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఉన్న ఏవీ గోడౌన్ దగ్గర దోష హౌస్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను పట్టణ సీఐ నాగరాజారావు, ఎస్సై చిన్న వీరయ్య, సిబ్బంది వారినీ అదుపులోకి తీసుకున్నారన్నారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, అరెస్టు అయిన వారిలో మునగాల పెద్ద ఏల్లాలు, కురుబ వెంకట సుధీర్, తలారి నరేంద్ర, అలాగే దూదేకుల హుస్సేన్ ఉన్నారన్నారు. నిందితుల దగ్గర నుండి రెండు మోటార్ బైకులు ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రేమ వ్యవహారమే ఈ దాడికి ప్రాథమిక కారణంగా గుర్తించినట్టు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచునున్నట్లు తెలిపారు అలాగే నియోజకవర్గంలో అసాంఘిక కార్యక్రమాలు చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో సి ఐ నాగరాజారావు, ఎస్ ఐ లు చిన్న పిరయ్య, శ్రీనివాస గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు పుస్తకాల పంపిణీ

### -నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో




**నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (నంది పత్రిక ):**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ సభ్యురాలు కశెట్టి తన్మయి తన జన్మదినోత్సవ సందర్భంగా మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో,ఇరవై అయిదు వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన్మయి గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టిన రోజు సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. పుట్టిన రోజు సందర్భంగా యువత వేడుకల కోసం అధిక ధనం వ్యయం చేయడం కన్నా ఆ రోజున అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. అభిరుచి మధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. కశెట్టి చంద్రశేఖర్ తన కుమార్తె తన్మయి పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా ఈ సేవా కార్య క్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాత కశెట్టి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, రీజనల్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ సభ్యులు చంద్ర మోహన్, పోసిన సుబ్బా రావు,యూసఫ్,డాక్టర్ కార్తికేయ,జగన్, ఛాత్రాలయ నిర్వహకులు మోక్షేశ్వరుడు, చాత్రాలయంలో ఉన్న బాలికలు పాల్గొన్నారు.




## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం... రేపు ఏపీలో వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఒక ప్రకటన విడుదల చేశారు. రేపు శనివారం విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపారు. మిగిలిన జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించారు. ప్రజలు చెట్ల కింద, పెద్ద హోర్డింగ్‌ల సమీపంలో నిలబడొద్దని సూచించారు. సముద్రం అలజడిగా ఉండి, అలల ఉద్ధృతి పెరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లకపోవడం సురక్షితమని స్పష్టం చేశారు.

## మహిళల భద్రత చట్టాలపై అవగాహన పెంచుకోండి : ఎస్సై మణికంఠ.




**నందికొట్కూరు జులై 17( నంది పత్రిక)** అమ్మాయిలు భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు, చిన్నారులకు కల్పించబడే రక్షణ భద్రత చట్టాలపై విద్యార్థిని దశలోని అవగాహన పెంచుకోవాలని ఎస్సై మణికంఠ సూచించారు. శుక్రవారం నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో జడ్పీ హైస్కూల్లో మహిళల భద్రత రక్షణ చట్టాలపై , సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ ఎస్సై మణికంఠ నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మణికంఠ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శక్తి ఆప్ అమల్లోకి తెచ్చిందని , ప్రతి ఒక్కరు యాప్ కలిగి ఉండడం ఎంతో ప్రయోజనకరమన్నారు. విద్యార్థినిలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోసపూరితమైన మాటలు నమ్మి మోసపోయి ఇబ్బందులకు గురికాకూడదని, అలా ఎవరైనా తమరి ని వేధింపుల గురిచేస్తే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని వాటిని వ్యతిరేకించాల తప్ప ప్రోత్సహించరాదని , ప్రోత్సహించిన వారిపై చట్టాత్పరమైన చర్యలు తప్పవని, బాల్య వివాహాల నిర్మూలనకు అందరి కృషి అవసరమని ఆయన విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని మెసేజ్ ల ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయరాదన్నారు. సైబర్ మోసానికి గురైతే పోలీస్ శాఖ ద్వారా న్యాయం పొందవచ్చును అన్నారు. పోలీస్ శాఖ మహిళల, అమ్మాయిలా భద్రత కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ల కు ఫోన్ చేసే సమాచారం అందజేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని మహిళలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకుని మైనర్ బాలిక భవిష్యత్తును కాపాడిన ఆదోని శక్తీ టీం పోలీస్ కానిస్టేబుల్స్ కు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** బాల్య వివాహాన్ని అడ్డుకుని ఓ మైనర్ బాలిక భవిష్యత్తును కాపాడడంలో కృషి చేసిన ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్స్ కె. రాజేశ్వరి, ఎస్. వీరాంజనేయుల ను జిల్లాపోలీసుకార్యాలయంలో శుక్రవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జరిగిన విషయఓ ఇటీవల ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న మైనర్ బాలికకు బాల్య వివాహం జరిపేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో, ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్స్ కె. రాజేశ్వరి, ఎస్. వీరాంజనేయులు వెంటనే స్పందించి ఐసీడీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, గ్రామ సచివాలయ అధికారులతో సమన్వయం చేసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలిక విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసులు అవగాహన చేయడంతో కుటుంబ సభ్యులు బాల్య వివాహాన్ని విరమించుకోవడంతో ఒక మైనర్ బాలిక భవిష్యత్తు ను కాపాడడం జరిగిందన్నారు. ఇటువంటి ఘటనలపై పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా ఎక్కడైనా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు గాని లేదా చైల్డ్ లైన్ 1098 కు గాని, సంబంధిత అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసి బాల్య వివాహాన్ని అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్స్ కె. రాజేశ్వరి, ఎస్. వీరాంజనేయుల ను, సహాకరించిన ఇతర శాఖల సిబ్బంది సేవలను కర్నూలు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా పియస్ సిఐ మస్తాన్ వలి పాల్గొన్నారు.

# విరాళాల దుర్వినియోగం పై ప్రధాని మోడీ మౌనం వీడాలి.

**రామ మందిరంలో పాలనను గాడిలో పెట్టాలి.**

**ఉద్యోగుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టాలి.**

**కర్నూలు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత.**




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఉత్తరప్రదేశ్ అయోధ్య లోని రామ మందిరం విరాళాల దుర్వినియోగం పై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం విడాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో డిసిసి అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ సూచన మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమలత మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో అయోధ్యలో రామ మందిరం చేపట్టామని చెప్పుకుంటున్న భాజపా నాయకులు విరాళాల దుర్వినియోగంపై మౌనవహించడమేమిటనీ మీసాల సుమలత ప్రశ్నించారు. అయోధ్య మందిరం దగ్గర నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని, హిందీ లెక్కింపు సిబ్బంది 40 మందిలో 12 మంది మాత్రమే విధులకు హాజరు కావడం బాధాకరమన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అయోధ్య రామాలయ పాలనను గాడిలో పెట్టాలని కోరారు. విరాళాలు పక్కదారి పట్టకుండా అయోధ్య దేవదాయ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17, నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వ సేవలను వేగంగా వారి చెంతకు చేర్చడమే ప్రధాన లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలను ఆమె నేరుగా కలుసుకోని, వారి సమస్యలను, వినతులను స్వయంగా అడిగి తెలుసుకున్నాను. వెంటనే సంబంధిత శాఖల అధికారులతో చరవాణిలో మాట్లాడి, ఆయా సమస్యలకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయడమే నా ప్రథమ బాధ్యతగా భావిస్తున్నానని ఆమె తెలిపారు.

# ఈ నెల 24 వరకు థియేటర్లలో “ఎస్ఐఆర్“ అవగాహన దృశ్యాలు ప్రదర్శించాలి..!!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు



**కడప, బ్యూరో చీఫ్ జూలై 17: నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 24 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని... థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే సమాచార శాఖ, రెవెన్యూ అధికారుల ద్వారా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించామని.. ఈ నెల 14 వరకు ఉన్న ఎస్.ఐ.ఆర్. గడువు 24వ తేదీ వరకు పొడిగింపుతో.. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 24వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# దృష్టి మళ్లించి బంగారు గొలుసు దొంగతనం చేసిన చెన్నైకి చెందిన మహిళ అరెస్ట్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కొలిమిగుండ్ల మండలానికి చెందిన ఓ మహిళ పెద్దపాడు నుంచి కర్నూలుకు ఆటోలో ప్రయాణిస్తున్నారు. అదే ఆటోలో తోటి ప్రయాణికురాలిగా ఎక్కిన ఓ గుర్తుతెలియని మహిళ, కర్నూలు టౌన్‌లోని గోపి హోటల్ సమీపంలో బాధితురాలు ఆటో దిగుతున్న సమయంలో ఆమె దృష్టి మళ్లించి మెడలో ఉన్న బంగారు పుస్తెల హారాన్ని కత్తిరించి తీసుకుని పారిపోవడానికి ప్రయత్నించింది. బాధితురాలి అరుపులు విన్న కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన బీట్ డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పీ. రామకృష్ణ వెంటనే అప్రమత్తమై నిందితురాలిని వెంబడించారు. సమీపంలో ఉన్న మహిళల సహకారంతో ఆమెను పట్టుకుని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితురాలు ఎసక్కీ అమ్మాల్ (36), భర్త: సురేష్, కోవిల్‌పట్టి, తూత్తుకుడి జిల్లా, తమిళనాడుకు చెందినదిగా గుర్తించి అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు 2.85 తులాల బంగారు పుస్తెల హారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**విజయవాడ బ్యూరో చీఫ్ జులై 17 నంది పత్రిక** ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం చింతలపూడిలోని తన క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకుల సమక్షంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. చింతలపూడి మండలానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు రూ.4,11,550, కామవరపుకోట మండలానికి చెందిన ఒకరికి రూ.34,341 విలువైన చెక్కులను అందజేశారు. మొత్తం 8 మందికి రూ.4,45,891 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు వంటి కారణాలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# “రాయలసీమను అవమానించే వ్యాఖ్యలు మానాలి.. సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## పోతిరెడ్డి నాగార్జున రెడ్డి“



**పోరుమామిళ్ల, జూలై 17 (నంది పత్రిక ):** మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి రాయలసీమను “క్యాన్సర్ గడ్డ“గా అభివర్ణించడం అత్యంత బాధాకరమని, సిగ్గుచేటైన వ్యాఖ్య అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా చంద్రబాబు నాయుడు, అలాగే మంత్రి నారా లోకేష్ రాయలసీమ సాగునీటి అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారని గుర్తు చేశారు. ఆ సమయంలో సొంత పార్టీలోని తెలంగాణ నేతలు, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఆ పనులను పూర్తి చేసిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా, “జలయజ్ఞం“ పేరుతో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కోటి ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. అయితే ఆయన ఆకస్మిక మరణంతో జలయజ్ఞం కార్యక్రమం పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, తెలుగు గంగ, గాలేరు-నగరి, ఎస్ఆర్‌బీసీ, నెల్లూరు జిల్లాలకు నీటిని అందించే ఉద్దేశంతో శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల నీటిమట్టం నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించే పనులు చేపట్టారని తెలిపారు. అయితే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వానికి భయపడి ఆ పనులను నిలిపివేశారని ఆరోపించారు.

గత రెండు సంవత్సరాల్లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత మేర నిధులు ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే గతంలో వైఎస్ఆర్, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాలు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు చేసిన ఖర్చు, ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన ఖర్చును ప్రజల ముందుంచాలని కోరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడం తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎన్ని ప్రచారాలు చేసినా వాస్తవాలను ప్రజలు గుర్తిస్తున్నారని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.

# స్థానిక కేడర్లకు ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా అమలు చేయాలి..!

## జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు

**కడప, బ్యూరో చీఫ్ జూలై 17 నంది పత్రిక:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన స్థానిక కేడర్ల ఏర్పాటు, ఉద్యోగుల కేటాయింపు మార్గదర్శకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కడప డిఆర్వో మల్లికార్జునుడు.. అన్నమయ్య జిల్లా డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి తోకలిసి అన్ని శాఖల శాఖాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రపతి ఉత్తర్వులు2025 అమలు పురోగతి, అలాగే జాబ్ క్యాలెండర్ ఫేజ్-×× కింద చేపట్టాల్సిన నియామకాలు, శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలు, సంబంధిత అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (స్థానిక కేడర్ల ఏర్పాటు, ప్రత్యక్ష నియామకాల నియంత్రణ) ఉత్తర్వులు2025 ప్రకారం ఉద్యోగులను కొత్త స్థానిక కేడర్లకు కేటాయించే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు.

ఉద్యోగుల కేటాయింపు కోసం ప్రభుత్వం జిల్లా, శాఖాధిపతి, సచివాలయ స్థాయిలలో అమలు కమిటీలను ఏర్పాటు చేసిందని, జిల్లా స్థాయి అమలు కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. జిల్లా, అనుబంధ జిల్లా కేడర్ పోస్టులకు ఉద్యోగుల కేటాయింపు ఈ కమిటీ ద్వారా నిర్వహించబడుతుందని వివరించారు. సేవా రికార్డుల ఆధారంగా ముసాయిదా సీనియారిటీ జాబితాలను సిద్ధం చేసి, అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం తుది జాబితాను ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఉద్యోగుల నుంచి ఆసక్తి, సీనియారిటీ, ప్రత్యేక ప్రాధాన్య వర్గాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక కేడర్లకు కేటాయింపులు చేపట్టాలని సూచించారు.

తుది కేటాయింపు జాబితా విడుదల అనంతరం అవసరమైన బదిలీ ఉత్తర్వులు జారీ చేసి, నిర్ణీత గడువులోగా ఉద్యోగులు కొత్త స్థానిక కేడర్‌లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గంగయ్య, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన కడప, అన్నమయ్య జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.-

# ఉయ్యాలవాడ మండలంలో ప్రజలకు పరిశుభ్రమైన సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం




## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఉయ్యాలవాడ జూలై 17 నంది పత్రిక** ఉయ్యాలవాడ మండలంలో రానున్న తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం నాడు జరిగిన ఈ సమావేశానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ నాయకులు హాజరై గ్రామాల వారీగా సమస్యలను సమీక్షించారు. ప్రతి గ్రామానికి అవసరమైన మోటార్లు, బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు, డీపెనింగ్ వంటి అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ .రాబోయే 34 నెలల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అత్యవసర పనుల కోసం సుమారు రూ.2.5 కోట్ల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. నీటి సమస్య తీవ్రత పెరగకముందే 1015 రోజుల ముందుగానే ప్రణాళిక రూపొందించి సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. అవసరమైన చోట కొత్త మోటార్లు, బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు, ఇతర తక్షణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.

ఉయ్యాలవాడ మండలంలో భూగర్భజలాల్లో ఉప్పు, మట్టి ఎక్కువగా ఉండటంతో బోరు నీటిని తాగడానికి ప్రజలు ఉపయోగించలేకపోతున్నారని వివరించారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంట్లు ఉన్నప్పటికీ, మూడు గ్రామాల్లో లేవని గుర్తించారు. ఆ మూడు గ్రామాల్లో డీఎంఎఫ్ నిధుల ద్వారా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. తాగునీటిని మరింత శుద్ధి చేసేందుకు అదనపు ఫిల్టర్ల ఏర్పాటు కోసం సుమారు రూ.1 నుంచి రూ.1.5 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన నిధులను ప్రభుత్వం లేదా జిల్లా పరిపాలన ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఉయ్యాలవాడ మండల ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పనులు ప్రారంభించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.



# జిల్లాలో ఈనెల 24వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

**తల్లితండ్రులు ఎవరో ఒకరు పాల్గొనకుండా**

**తల్లితండ్రులు ఇద్దరూ పాల్గొనాలి**

**పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు**

**జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశం**

**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై 17 నంది పత్రిక** ఈ నెల 24వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ చెప్పారు. పాఠశాల, విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపడేందుకు ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ లో విద్యా ప్రమాణాల స్థాయి, పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడం జరుగుతుందని, కావున విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులలో ఎవరో ఒకరు పాల్గొనకుండా ఇద్దరూ పాల్గొని వారి పిల్లలతో పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం నెరవేరుతుందన్నారు. ఈనెల 24వ తేదీ ఉదయం 9. 30 ని.ల నుండి మధ్యాహ్నం 12. 45 ని.ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయి, పాఠశాలలో సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యా శాఖకు సంబందించిన లీప్ యాప్ ను ఆయా విద్యార్థుల తల్లితండ్రులు కూడా డౌన్లోడ్ చేసుకుంటే టీచర్స్ అటెండెన్స్, తమ పిల్లల విద్య పురోగతి స్థాయి, మెరుగుపరుచుకునేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి తెలుసుకోవచ్చున్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ను పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగేలా రంగోలి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి సమాజంలోని దాతల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమైనదన్నారు. పాఠశాలలకు పుస్తకాలు, మౌలిక సదుపాయాలు, వంటి కార్యక్రమాల మద్దత్తు కోసం భాగస్వాములయ్యే దాతలు డోనర్స్ యాప్ లో నమోదు అయ్యేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు, పాఠశాల నిర్వహణ కమిటీ ఎస్ ఎం సి సభ్యులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారన్నారు. . మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ సందర్భంగా ప్రతి విద్యార్థికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డు, హాజరు వివరాలు, విషయాల వారీగా అభ్యాస స్థాయి, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) పురోగతి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనడం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై తల్లిదండ్రులకు సమగ్ర సమాచారం అందించబడుతుందన్నారు. రానున్న సోమవారం 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో లలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం లో అభినందన కార్యక్రమం నిర్వహించి సన్మానించడం జరుగుతుందన్నారు.



# భీమవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం విజయవంతం





**ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ**

భీమవరం బ్యూరో చీఫ్ జూలై 17 నంది పత్రిక నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు విడతలుగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం భీమవరం, మునిసిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన నాలుగో విడత నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చిందని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక నియోజకవర్గ స్థాయి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. సామాన్యునికి కూడా న్యాయం జరిగే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, భూ సమస్యలు, రేషన్ కార్డులు, పించన్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి భీమవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు క్షేత్రస్థాయిలో వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం అందించే అవకాశం కలుగుతోందన్నారు. ఒక నెలలో నాలుగు వారాల పాటు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ అర్జీలను స్వీకరించడంతోపాటు వాటిని పరిష్కరించడం ఎంతో ముఖ్యమని అన్నారు. నియోజకవర్గ స్థాయిలోనే జిల్లా స్థాయి అధికారులు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించడం వల్ల ప్రజలకు సమయం, శ్రమ ఆదా అవుతాయన్నారు. నాల్గవ విడతకు వచ్చిన ప్రతి ఒక్క అర్జీని ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నాలుగు వారాల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. పరిష్కారం సాధ్యం కాని అంశాలపై సంబంధిత అర్జీదారులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆదేశించారు. భీమవరం నియోజకవర్గంలో నాలుగు వారాలుగా వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నేడు నిర్వహించిన నాలుగో విడత పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 34 ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. వీటిలో భీమవరం అర్బన్ నుంచి 25, భీమవరం రూరల్ నుంచి 5, వీరవాసరం మండలం నుంచి 4 అర్జీలు అందినట్లు వివరించారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు,రేషన్ కార్డులు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు,తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముగింపు చేయరాదని అధికారులకు సూచించారు. తమ పరిధిలో లేని అంశాలపై అర్జీదారులకు స్పష్టమైన సమాచారం అందించి, అవసరమైతే ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు.పీజీఆర్ఎస్‌లో ప్రజల నుండి వచ్చిన కొన్ని అర్జీలు :- వీరవాసరం మండలం బొబ్బనపల్లి గ్రామం చెందిన తన్నీడి రామకృష్ణ ఆర్ అండ్ బి స్థలము ఆక్రమించుకుని బాత్రూం నిర్మించారు పరిశీలించి అక్రమ కట్టడాన్ని తొలగించాలని మోపిదేవి స్వామి నాయుడు ఫిర్యాదు చేశారు. భీమవరం పట్టణం 21వ వార్డుకు చెందిన అబ్దుల్ బాజీద్ చేసుకున్న దరఖాస్తు, రెండు సంవత్సరముల క్రితం తన భార్య బేగం అబ్దుల్ మోమీనాబేగం చనిపోయారాని ఆమె పేరున ఉన్న డిట్కో గృహమును తన పేరును మార్చాలని కోరారు.

భీమవరం మున్సిపాలిటీ మెంటే వారి తోట స్మశాన వాటిక సమీపంలో నివాసాలు ఉంటున్న ఎం అన్నమ్మ,

**పి.అన్నపూర్ణ, టీ.యాకోబు,**

**సి.వెంకటేశ్వరరావు,** బి.ముసలయ్య, తదితరులు,30 కుటుంబలుకు పైగా ఏళ్ల తరబడి నివాసములు ఉంటున్నాము త్రాగునీరు సదుపాయము లేక చిన్నపిల్లలతో ఇబ్బందులు పడుచున్నాము మంచినీటి సదుపాయం కల్పించాలని ఫిర్యాదు చేశారు.వీరవాసరం మండలం తమ్మినీడి వారి పాలెం గ్రామానికి చెందిన తమ్మినీడి పూజిత, నాకు తోలేరు గ్రామ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి భూమి పన్ను కట్టించుకోమని విఆర్ఓ ను అడుగుగా నెల రోజులు గా కాలయాపన చేస్తున్నారు ఎన్నిసార్లు అడిగిన సరైన సమాధానం చెప్పడం లేదు అని వారి భూమికి పన్ను పకట్టించుకుని సత్వర న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్‌డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, భీమవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ.అప్పారావు, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ. రాంబాబు, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, వ్యవసాయ శాఖ జేడి జెడ్ వెంకటేశ్వర్లు, సీపీఓ కె.శివపార్వతి, డీఎస్ఓ ఎన్.సరోజ,

జిల్లా కార్మికశాఖ అధికారి ఏ.లక్ష్మి, ఐసీడీఎస్ పీడీ డి.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.అరుణకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు–ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్–వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం–2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని

ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

## కరోనా కేసులపై ఆందోళన వద్దు: మంత్రి సత్యకుమార్ యాదవ్

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నమోదైన కరోనా కేసుల పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో జూన్ 26 నుంచి జూలై 16 మధ్య 12 కోవిడ్ కేసులు నమోదు కాగా, నలుగురు మరణించినట్లు అధికారులు వెల్లడించిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

ఎన్టీఆర్ జిల్లా రాయనపాడులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్నవి కేవలం అక్కడక్కడా కనిపిస్తున్న చెదురుమదురు కేసులేనని, వైరస్ తీవ్రస్థాయిలో వ్యాప్తి చెందడం లేదని ఆయన వివరించారు. కేరళ (115), కర్ణాటక (64), తమిళనాడు (39) వంటి పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కేసుల సంఖ్య చాలా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

ఇప్పటివరకు గుర్తించిన వేరియంట్లు ప్రమాదకరమైనవి కావని, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలోనే ఈ ప్రభావం కనిపిస్తోందని అధికారులు తెలిపారన్నారు. నమూనాలను తదుపరి విశ్లేషణ కోసం పుణెలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఆసుపత్రుల్లో ఐసోలేషన్ వార్డులను, శానిటైజర్లను అందుబాటులో ఉంచిందని, కడప వంటి ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ బృందాలను రంగంలోకి దించిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. కేంద్రం నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు ఏవీ రాలేదని, వర్షాకాలం దృష్ట్యా ప్రజలు పరిశుభ్రత పాటించడం మంచిదని ఆయన సూచించారు.

## రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి

**ఉత్తర్వులు జారీచేసిన కూటమి ప్రభుత్వం**

**ఈ నెల 26న రాష్ట్ర పండుగా కోటయ్య జయంతి**

**హర్షం వ్యక్తంచేసిన మంత్రి సవిత**

**సీఎం చంద్రబాబుకు మంత్ర సవిత ధన్యవాదాలు**

**చేనేతల్లో హర్షాతిరేకాలు**

**సీఎం చంద్రబాబుకు, మంత్రులు నారా లోకేశ్ కు మంత్ర సవితకు కృతజ్ఞతలు**





అమరావతి బ్యూరో చీఫ్ జూలై 17 నంది పత్రిక : ప్రజాబంధు, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో చేనేత రంగ పటిష్టత ప్రగడ కోటయ్య ఆది నుంచి అలుపెరగని కృషి చేశారు. స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తరవాత రాష్ట్రంలో నేతన్న జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, నూలు సరఫరాకు ఉద్యమాలు నడిపిన చరిత్ర ప్రగడ కోటయ్యది. 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు కోటయ్య సత్యాగ్రహం నిర్వహించారు. పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.దీంతో ఆనాటి కేంద్రప్రభుత్వం దిగి వచ్చి, ప్రగడ కోటయ్య డిమాండ్లకు అంగీకారం తెలపడంతో 75 రోజుల పాటు సాగిన సత్యగ్రహం ఉద్యమాన్ని కోటయ్య విరమించారు. నేతన్నలకు మెరుగైన జీవనం అందించడానికి కోటయ్య జైలు జీవితం సైతం అనుభవించారు. నెల్లూరు, చీరాల, రాజమండ్రిలో సహకార నూలు మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. 200కు పైగా చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ్యునిగా చివరి శ్వాస వరకూ చేనేతల అభ్యున్నతికి ప్రగడ కోటయ్య శ్రమించారు. కోటయ్య సేవలను కొనియాడతూ ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రజాబంధుగా నామకరణం చేసి సత్కరించారు. 1915, జూలై 26న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించిన ప్రగడ కోటయ్య 1995 నవంబరు 26న తుది శ్వాస విడిచారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కృషి చేసిన ప్రగడ కోటయ్య సేవలు భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 26న ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర సచివాలయం, జిల్లా కలెక్టరేట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆ ఉత్తరుల్లో పేర్కొంది. ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. నేతన్నలు ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

**నేతన్నల్లో హర్షాతిరేకాలు** ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై నేతన్నలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి నాంది పలికిన ఘనత ప్రగడ కోటయ్యదేనని తెలిపారు. కోటయ్యకు కూటమి ప్రభుత్వం సరైన గుర్తింపునిచ్చిందంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తమ ఆత్మాభిమానానికి గౌరవమిస్తూ...ప్రగడ కోటయ్య జయంతి రాష్ట్ర పండుగ ఉత్తర్వులు జారీచేయడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిల్లుల పాస్ కోసం బిజెపి వ్యూహం

**విపక్ష పార్టీలను బుట్టలో వేసుకునే యత్నం**

**ఈసారి రాజ్యాంగ సవరణ వీగిపోతే బిజెపి పరవు పోయినట్లే**

గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బిజెపి మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులు ఆమోదింపచేసుకోవడానికి ఇదే సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు. గత సెషన్‌లో బిజెపి వ్యూహాత్మకంగా ఉందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఓ రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులు బలం లేకపోవడంతో వీగిపో యాయి. ఇప్పుడు మరోమారు ప్రయత్నంలో బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నెగ్గించుకోవాలన్న పట్టుదలతో భాజపా నాయకత్వం పనిచేస్తోంది. 2/3వ వంతు ఆధిక్యం లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా పరిణమించింది. తర్వాత ప్రతిపక్షం దూకుడు మొదలుపెట్టింది. ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తృణమూల్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారు. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుంది. ఈ రెండు అవకాశాలను అనుకూలంగా మలచుకునే పనిలో భాజపా నాయకత్వం తలమునకలైంది. ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్లపెంపు ప్రతిపాదన ఉన్నా దానికి ప్రాతిపదికను పెట్టలేదు. ఈసారి అలాకాకుండా.. రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లను 50శాతం మేర పెంచుతామని, దానివల్ల లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇవ్వడానికి బిజెపి సమాయత్తమైంది. ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్‌పవార్ పార్టీ ఆకర్షితమైంది. 50శాతం సీట్లు పెంచేలా బిల్లులో స్పష్టత ఇస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. డీఎంకే కూడా వ్యతిరేకించకపోవచ్చున్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నెరపుతోంది. ప్రధానంగా డిఎంకె, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిలను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. తృణమూల్ చీలిపోవడం, మరోపార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండటంతో తమకు ఇంతకంటే మంచి తరుణం రాదని భావించి.. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు. ఇప్పటికే భాజపా అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లున్నాయి. తృణమూల్ నుంచి విడిపోయిన 20 మంది, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నుంచి బయటపడిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కి చేరనుంది. శరద్‌పవార్ పార్టీకి చెందిన 8 మంది మద్దతు లభిస్తే 327కి, డీఎంకే అండగా నిలిస్తే ఈ సంఖ్య 349కి చేరుతుంది. 2/3వ వంతు బలమైన 360ని చేరుకోవడానికి మరో 11మంది అవసరమవుతారు. వైకాపాకు చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. అంటే ఇంకా ఆరుగురు తక్కువవుతారు. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కి తగ్గుతుంది. అప్పుడు హాజరైనవారిలో 346 మంది మద్దతిస్తే చాలు. సభలోని 540 మంది హాజరైతేనే మెజార్టీకి 360 మంది అవసరం అవుతారు. మొత్తంగా బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేకపోతే బెడిసి కొడుతుందా అన్నది చూడాలి.

## జైషే మహ్మద్ టెర్రర్ మాడ్యూల్ ఛేదన

**ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురి అరెస్ట్**

ఉగ్రవాద అణచివేత చర్యల్లో భాగంగా గుజరాత్ పోలీసులు జైషే మహమ్మద్ టెర్రర్ మాడ్యూల్‌ను ఛేదించారు. పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఈ ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేశారు. బిలాల్ అబిద్ షేరా, మహమ్మద్ అయూబ్ కడివాల్, మహమ్మద్ షఫీ ముఖి, మహమ్మద్ హసన్ కరాడియా, మహమ్మద్ సునాసరగా వారిని గుర్తించారు. న్యాయస్థానం వీరికి జులై 24 వరకు పోలీసు కస్టడీ విధించింది. ఇటీవల ఎనిమిది మంది జైషే అనుమానితులను గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. దేశంలో ఉగ్రకార్యకలాపాలు నిర్వహంచేందుకు ఒక నెట్‌వర్క్ కోసం వారు యత్నిస్తున్నట్లు తెలిసింది. వారిని విచారిస్తున్నప్పుడే ఈ ఐదుగురి పేర్లు బయటకు వచ్చాయి.

# స్కూల్ యూనిఫాంల కుట్టింపు పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంల కుట్టింపు పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్యశారద సూచించారు. శుక్రవారం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని శాంతి మండల సమాఖ్యను సందర్శించిన జిల్లా కలెక్టర్, మహిళా సంఘాల సభ్యులు చేపడుతున్న యూనిఫాంల కుట్టింపు ప్రక్రియను పరిశీలించారు. యూనిఫాంల నాణ్యత, కొలతలు, పనుల పురోగతిపై ఆరా తీసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి యూనిఫాంను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులకు సరైన కొలతలతో, యూనిఫాంలను సకాలంలో అందేలా కుట్టింపు పనులను వేగవంతం



చేయాలని అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులకు ఆదేశించారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యూనిఫాంల తయారీ, పంపిణీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం



లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సందర్భనలో డి ఆర్ డి ఓ నాగ పద్మజ, సంఘం తహసిల్దార్ రాజ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# చిన్నారుల ఉజ్వల భవితకు పూర్వ ప్రాథమిక విద్య

చిన్నారుల విద్యకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట పరిధిలోని మునిపల్లె ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారి ఏ. శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆటలు, పాటలు, కథలు, వివిధ విద్యా కార్యకలాపాల ద్వారా చిన్నారుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించి, వారి సమగ్ర వికాసానికి ఈ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రతి పాఠశాలలో సమర్థంగా అమలు చేసి, చిన్నారులకు నాణ్యమైన పునాది విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి వారి



విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు




లు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ప్రభాకర్, ఉపాధ్యాయులు విష్ణుప్రియ, నాగపాప, కవిత, సుజిత, పాఠశాల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు, అంగన్‌వాడీ కార్యకర్త, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షాదీఖానా స్థలం తిరిగి కేటాయించాలని మైనార్టీల ధర్నా

షాదీఖానా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మైనార్టీలు శుక్రవారం హనుమకొండలోని నుమాయిస్ మసీదు ఎదురుగా ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. మైనార్టీలకు కేటాయించిన స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో పాల్గొన్న మైనార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనూ వారు తమ నిరసన కొనసాగించారు. అనంతరం వారిని పోలీసులు విడుదల చేశారు. మైనార్టీల అరెస్టుపై ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి నిరసనకారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు కూడా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని మైనార్టీలకు న్యాయపరమైన సహాయం అందించారు. షాదీఖానాకు న్యాయబద్ధంగా కేటాయించిన స్థలాన్ని తిరిగి ఇచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని



మైనార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నయీమొద్దీన్, సయ్యద్ మసూద్, జుబేర్, మహమూద్, ఫెరోజ్, ఖలీల్, అబ్బు, తౌసిఫ్, మోయిన్, ఇస్మాయిల్, అష్రఫ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు వినోద్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని





వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 63వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ బాల బాలికల పాఠశాలలో మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ తన సతీమణి కనకతార వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ తాగునీటి ప్లాంట్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇస్తూ, సంబంధిత అధికారులు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన తిరుమల కొండెక్కిన పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవా...

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం ఆమె అలిపిరి నడకమార్గం ద్వారా కాలినడకన తిరుమల కొండకు చేరుకున్నారు. తిరుమల చేరుకున్న అన్నాలెజినోవాకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత అధికారులు ఆమెకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఇటీవల పవన్ కు ముంబైలో కుడి భుజం శస్త్రచికిత్స జరగడం తెలిసిందే. కొన్నిరోజుల కిందటే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన పవన్ హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. పవన్ కు విజయవంతంగా సర్జరీ జరిగిన నేపథ్యంలో, నేడు అన్నా లెజినోవా తిరుమల పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.



## వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా చర్యలు కొనసాగించాలని అభిప్రాయపడ్డారు.

## పొన్నం సత్తయ్య సేవాస్ఫూర్తితో మహిళలకు అండ



సంఘాల ఆర్థిక సాధికారతకు, సామాజిక కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న "పొన్నం సత్తయ్య స్టీల్ బ్యాంక్" తొలి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్టీల్ బ్యాంక్ ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు అభినందించుకొని సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని వీవో సంఘాలకు ఏడాది క్రితం స్టీల్ బ్యాంక్ సామగ్రిని అందజేయడం వల్ల గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగం చేకూరిందన్నారు. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల కోసం అవసరమైన స్టీల్ సామగ్రి అందుబాటులో ఉండటంతో మహిళా సంఘాలపై ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకున్న ఈ ప్రజాహిత నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలు పరోక్షంగా లబ్ధి పొందుతున్నాయని, నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాజిరెడ్డి అన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తాయని, గ్రామీణ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, ఊసకోల ప్రకాష్, అశోక్ ముఖర్జీ, సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ స్రవంతి, వివో సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మెక్సికోలో భారీ భూకంపం.. 7.3గా నమోదైన తీవ్రత

మెక్సికో దక్షిణ పసిఫిక్ తీర ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. గ్వాటెమాలా సరిహద్దుకు సమీపంలో చోటుచేసుకున్న ఈ భూప్రకంపనల ప్రభావం మెక్సికో సిటీతో పాటు ఎల్ సాల్వడార్ వరకు విస్తరించింది. యూఎస్ జియోలాజికల్ సర్వే నివేదిక ప్రకారం, రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. చియాపాస్ తీరానికి సమీపంలోని అఖిలెస్ సెర్డాన్‌కు నైరుతి దిశగా 48 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో 15 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ ప్రధాన భూకంపానికి ముందు సముద్ర గర్భంలో స్వల్ప స్థాయిలో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com